# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 2 సంచిక : 6 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 10 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE :6 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 10 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ప్రతి వారం ప్రజల మధ్యనే ఉంటా

- కోనసీమ జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభ
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించినట్లు వెల్లడి
- భూమికి పూర్తి భద్రత కల్పించేలా రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు
- రూ.240 కోట్లతో ఈపీడీసీఎల్ గ్రిడ్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన



పెన్ పవర్ డెస్క్:సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు మూల మంత్రాలతోనే కూటమి ప్రభుత్వం ముం దుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయానికి పరిమితమై పనిచేయడం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపడమే అసలైన సుపరిపాలన అని, దానికోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఉద్ఘాటిం చారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని మాచడవ పండువారిపేటలో బుధవారం నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి వారం ప్రజల వద్దకే వస్తున్నానని, వారి బాగోగులు తెలుసుకుంటూ పాలన సాగిస్తున్నానని తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన పేదల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నానని సీఎం గుర్తుచేశారు. అలాగే, ప్రతి నెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

- మిగతా 2లో



## నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు

## చంద్రబాబు ట్వీట్

- మూడేళ్ల క్రితం తన అరెస్టును గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు
- ప్రజల మద్దతుతో 2024 ఎన్నికల్లో నిజం గెలిచిందన్న టీడీసీ అధినేత
- రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాల నిర్వహణ
- తెలుగు జాతిని నంబర్ 1 చేయడమే తన లక్ష్యమని పునరుద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:"ప్రజల కోసం నిలబడితే ప్రజలు మన వెంట నిలబడతారు, నిజం కోసం నిలబడితే నిజమే మనల్ని నిలబెడుతుంది. ఇదే నా నమ్మకం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు అన్నారు.

- మిగతా 2లో



## 53 రోజులు జైల్లో చంద్రబాబు.. 53 కొవ్వొత్తులు వెలిగించిన నారా లోకేశ్

- చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి మూడేళ్లు పూర్తి
- 'నిజం గెలిచింది' నినాదంతో నిరసన తెలిపిన నారా లోకేశ్
- 53 రోజుల నిర్బంధానికి గుర్తుగా 53 కొవ్వొత్తులు వెలిగింపు
- జగన్ కుట్రపూరితంగా తప్పుడు కేసు పెట్టారని లోకేశ్ ఆరోపణ
- ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నిరసన తెలిపారు. 'నిజం గెలిచింది' అనే నినాదంతో ఉండవల్లిలోని తన నివాసంలో 53 కొవ్వొత్తులు వెలిగించి, నాటి ఘటనను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ స్పందిస్తూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున నాటి ముఖ్యమంత్రి జగన్ రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా తప్పుడు కేసు బనాయించి చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయించారని

- మిగతా 2లో

## ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల



- సెప్టెంబర్ 11న ఫొటో సహిత ఓటర్ల జాబితా ప్రదర్శన
- 15వ తేదీన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా రూపకల్పన
- 19న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా రూపకల్పన

- మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి



- అధికార దుర్వినియోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ శ్రేణులు నిలబడాలని పిలుపు
- సర్ ప్రక్రియలో 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని వెల్లడి
- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా

పెన్ పవర్ డెస్క్:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఒక 'కురుక్షేత్ర సంగ్రామం' లాంటివని వైసీపీ అధినేత జగన్ అన్నారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల

- మిగతా 2లో



## తిరుమల భక్తులకు ఇకపై రూ.10 లక్షల బీమా

- భక్తుల ప్రమాద బీమా రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు
- సహజ మరణానికి రూ.2 లక్షల బీమా
- బీమా పథకానికి ఎల్ఐసీకి రూ.2.12 కోట్ల ప్రీమియం చెల్లింపు
- లడ్డూ తయారీకి 400 అదనపు పోస్టులకు ప్రతిపాదనలు
- ఆహార వ్యర్థాలతో బయోగ్యాస్ తయారీకి ప్లాంట్

- మిగతా 2లో



తెలుగు రాష్ట్రాలకు రైల్వే శుభవార్త..

## కొత్త లైన్లకు కేంద్రం ఆమోదం

- దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం
- ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్‌కు గ్రీన్ సిగ్నల్
- అరక్కోణం-రేణిగుంట మధ్య 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం
- మూడు ప్రాజెక్టుల కోసం రూ. 10,021 కోట్లు కేటాయింపు
- ఏపీ, తెలంగాణలో రైల్వే సామర్థ్యం పెంచడమే లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం

- మిగతా 2లో

## మళ్లీ అదే సెంటిమెంట్‌తో... జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు



- మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్
- 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర ప్రారంభం
- బాపట్ల జిల్లా పర్చూరు కార్యకర్తల సమావేశంలో ప్రకటన
- 2029 ఎన్నికలే లక్ష్యంగా రెండో విడత యాత్రకు వ్యూహరచన
- 'ప్రజా సంకల్ప యాత్ర' సెంటిమెంట్‌నే మళ్లీ ఫాలో అవుతున్న జగన్

- మిగతా 2లో

## "బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?".. మీడియాపై పినరయి విజయన్ ఫైర్

- ఈడీ కేసుపై మీడియా ప్రశ్నలకు తీవ్రంగా స్పందించిన పినరయి విజయన్
- "నాతో పాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?" అంటూ విలేకరులపై ఆగ్రహం
- విజయన్, ఆయన కుమార్తె, అల్లుడిపై కేసు నమోదు చేయాలని ఈడీ సిఫార్సు
- విలేకరులతో మాట్లాడటానికి విజయన్ నిరాకరించడం కొత్తేమీ కాదని విశ్లేషణలు
- గతంలోనూ మీడియా ప్రతినిధులపై ఆయన ఇలాగే ప్రవర్తించారు



పెన్ పవర్ డెస్క్:కేరళ ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మరోసారి మీడియా ప్రతినిధులపై తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు గురించి మీడియా వెంటపడడంతో సహనం కోల్పోయారు. "నాతో పాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?" అని

- మిగతా 2లో



## 'ఎంత ధైర్యం?'..

### విద్యార్థికి నోటీసులపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- న్యాయ విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు
- నోటీసులు ఉపసంహరించినా తీవ్రంగా స్పందించిన కోర్టు
- విద్యార్థులపై చర్యలు వద్దని గతంలోనే ఆదేశాలిచ్చామని గుర్తుచేసిన కోర్టు
- యూపీ అధికారులపై అలహాబాద్ హైకోర్టు మండిపాటు
- ఆకృతి చౌధరి ఎన్ఎస్ఏ నిర్బంధం రద్దు

- మిగతా 2లో

## ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదు

- ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన.. కేంద్రానికి మద్దతు
- తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అసెంబ్లీలో వెల్లడి
- ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వాదనకు తెలంగాణ మద్దతు



పెన్ పవర్ డెస్క్:ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన శాసనసభలో వెల్లడించారు.ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నట్లు వాహన యజమానుల నుంచి గానీ, ఆటోమొబైల్ రంగ నిపుణుల

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# “సేన” వాటా ఇదే

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన డిమాండ్లు భారీగానే ఉండనున్నాయి. ఒకరకంగా టీడీపీని కొంత ఇబ్బందికరమైన పరిణామమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సిద్ధమవుతుంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సంబంధించి అధికార కూటమిలో సీట్ల సర్దుబాటు, డిమాండ్ల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం కోసం సీట్ల విషయంలో రాజీ పడిన జనసేన పార్టీ, ఈసారి క్షేత్రస్థాయిలో పార్టీ బలం, కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని గట్టి డిమాండ్లనే ముందుంచుతోంది. తమ పార్టీ కార్యకర్తలలో జోష్ నింపాలంటే ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేయాలని జనసేన భావిస్తుంది. ఇప్పటికే జనసేన నుంచి నివేదిక సిద్ధమయినట్లు సమాచారం. చంద్రబాబు వద్ద చర్చల్లో ఈ నివేదిక మేరకు పెట్టే అవకాశముందని తెలిసింది.

**జనసేన ప్రధాన డిమాండ్లుఇవేనట...**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 30 శాతం సీట్ల వాటాను జనసేన కోరుకుంటుంది. 2024 సార్వత్రిక ఎన్నికల నాటి తక్కువ సీట్ల ఫార్ములా స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించదని జనసేన స్పష్టం చేసింది. తెలుగుదేశం పార్టీ ప్రాథమికంగా 15% సీట్లు ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా, జనసేన మాత్రం కనీసం 25 నుండి 30 శాతం సీట్లను కేటాయించాలని గట్టిగా డిమాండ్ చేస్తోంది. నామినేషన్లకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చే వలస నాయకులకు జనసేన కోటాలో సీట్లు ఇవ్వకూడదని, క్షేత్రస్థాయిలో కష్టపడిన అసలైన జనసైనికులకే టికెట్లు కేటాయించాలని పార్టీ శ్రేణులు అధిష్ఠానాన్ని కోరుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఫార్ములా కాకుండా, ఆయా జిల్లాల్లో జనసేనకు ఉన్న క్షేత్రస్థాయి బలం, సామాజిక సమీకరణల ఆధారంగా సీట్ల పంపిణీ జరగాలని కోరుతోంది. ఈ మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. చంద్రబాబును ఒప్పించేందుకు కూడా పవన్ సిద్ధమయినట్లు సమాచారం.

**జనసేన ఆశిస్తున్న కార్పొరేషన్లు ఇవే...**

ముఖ్యంగా జనసేన బలంగా ఉన్న ఉమ్మడి గోదావరి, కృష్ణా, విశాఖపట్నం మరియు గుంటూరు జిల్లాల్లోని కార్పొరేషన్లపై పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు విశాఖపట్నం మేయర్ అభ్యర్థిని తమకే కేటాయించాలని అడిగే అవకాశముంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ నగర పరిధిలో జనసేన ఒక్క సీటులో కూడా పోటీ చేయలేదు. కాబట్టి, ఈసారి విజయవాడ మేయర్ పీఠాన్ని లేదా మెజారిటీ డివిజన్లను తమకే కేటాయించాలని జనసేన నేతలు బలంగా డిమాండ్ చేస్తున్నారు.

**రాజమహేంద్రవరం కార్పొరేషన్ :**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేనకు బలమైన కోట కావడంతో, ఈ కార్పొరేషన్ మేయర్ స్థానం లేదా అత్యధిక వార్డులు తమకే దక్కాలని పట్టుబడుతోంది.

**కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్:**

కాకినాడ నగర మరియు గ్రామీణ పరిధిలో పార్టీకి ఉన్న బలమైన క్యాడర్ రీత్యా ఇక్కడ మేయర్ అభ్యర్థిత్వంపై జనసేన కన్నేసింది. విశాఖపట్నం : ఉత్తరాంధ్రలో పార్టీ ఉనికిని మరింత చాటుకునేందుకు వీలుగా విశాఖ పట్నంలోని కీలక డివిజన్లతో పాటు డిప్యూటీ మేయర్ లేదా మేయర్ రేసులో భాగస్వామ్యం కోరుతోంది. రాజధాని ప్రాంత పరిధిలోని స్థానాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది తిరుపతి : తిరుపతిలోనూ జనసేన పాగా వేయాలని చూస్తుంది. తిరుపతి కార్పొరేషన్ సీటును జనసేనకు ఇవ్వాలని కోరనుంది. జనసేన తిరుపతి నియోజకవర్గం పరిధిలో బలంగా ఉండటంతో ఇక్కడ కూడా తాము పోటీ చేస్తామన్న ప్రతిపాదనతో చర్చలకు సిద్ధమవుతుంది. ఈ ప్రతిపాదనలతో టీడీపీకి కొంత ఇబ్బందికరంగా మారే అవకాశముంది. ఉత్తరాంధ్రలో, రాయలసీమలో అత్యధికంగా ఉన్న తమ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఒకవైపు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఏం జరుగుతుందన్నది ఉత్కంఠగా మారింది.

# ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదు

- మొదటి పేజి తరువాయి

నుంచి గానీ రవాణా శాఖ దృష్టికి ఎటువంటి సమాచారం రాలేదని మంత్రి తెలిపారు. “ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించి మా వద్ద ఎటువంటి ప్రతికూల నివేదికలు లేవు. అందువల్ల, దీనిపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసే లేదా నియంత్రణ చర్యలు చేపట్టే ఆస్కారం లేదు” అని ఆయన వివరించారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే ఏకీభవించారు. గత జూలైలో కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి సైతం లోక్‌సభలో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకు పైగా పెట్రోల్ కార్లు ఇథనాల్ కలిపిన ఇంధనంతోనే నడుస్తున్నాయని, ఇంజన్ వైఫల్యాలపై ఎటువంటి నిర్దిష్ట ఫిర్యాదులు రాలేదని ఆయన వెల్లడించారు. గతంలో సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్), ఈ20 ఇంధనంలోని అధిక తేమ, క్లోరైడ్ స్థాయిల వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. అయితే, ఈ అంశంపై మరింత ధ్రువీకరణ అవసరమని పేర్కొంటూ తదనంతరం ఆ లేఖను ఉపసంహరించుకుంది. ప్రస్తుతం అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఈ20 ఇంధనం వల్ల వాహనాలకు ఎలాంటి ముప్పు లేదనే అభిప్రాయంతో ఉన్నాయి.

## “బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?”.. మీడియాపై పినరయి విజయన్ ఫైర్

- మొదటి పేజి తరువాయి

వారిపై విరుచుకుపడ్డారు.

వివరాల్లోకి వెళితే... బుధవారం చంగనచేరికి వెళుతుండగా మార్గమధ్యంలో విజయన్ మధ్యాహ్నం కల్లిస్సేరిలోని పీడబ్ల్యూడీ రెస్ట్ హౌస్‌లో ఆగారు. అప్పటికే అక్కడ వేచి ఉన్న మీడియా ప్రతినిధులు, ఆయన కారు దిగగానే చుట్టుముట్టి ఈడీ కేసు గురించి ప్రశ్నలు సంధించారు. అయితే విజయన్ మౌనంగా రెస్ట్ హౌస్‌లోకి నడిచారు. విలేకరులు ఆయన్ను అనుసరిస్తూ లోపలికి వెళ్లి మళ్లీ అవే ప్రశ్నలు అడిగారు. ఒక గదిలోకి వెళ్లే ముందు, వెనక్కి తిరిగిన విజయన్ తీవ్ర అసహనంతో.. “నేను ఇక్కడికి వచ్చింది మిమ్మల్ని కలవడానికి కాదు” అని చెబుతూ, “నేను ఎక్కడికి వెళితే అక్కడికి వస్తారా... బాత్రూంలోకి వెళ్లినా వదలరా?” వ్యాఖ్యానించారు. అనంతరం గదిలోకి వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత బయటకు వచ్చి మౌనంగానే తన వాహనంలో చంగనచేరికి వెళ్లిపోయారు.

పినరయి విజయన్, ఆయన కుమార్తె టి. వీణ, అల్లుడు, ఎమ్మెల్యే పి.ఎ. మహమ్మద్ రియాస్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ ఈడీ ఇటీవల రాష్ట్ర పోలీస్ చీఫ్‌కు సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 66(2) ప్రకారం ఈడీ తన దర్యాప్తు వివరాలను, ఆధారాలను పోలీసులకు పంపింది. ఈ నేపథ్యంలో మీడియా ఆయన్ను వివరణ కోరే ప్రయత్నం చేయగా ఈ ఘటన చోటుచేసుకుంది. విజయన్ మీడియా పట్ల ఇలా కఠినంగా వ్యవహరించడం ఇది మొదటిసారి కాదు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దశాబ్దాలుగా కొనసాగుతున్న వారపు కేబినెట్ అనంతర మీడియా సమావేశాన్ని రద్దు చేశారు. 2017లో తిరువనంతపురంలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలతో సమావేశానికి వెళ్లినప్పుడు మీడియా ప్రతినిధులను ‘బయటకు వెళ్లండి’ అంటూ గట్టిగా మందలించిన ఘటన అప్పట్లో వైరల్ అయింది. ఇప్పుడు మరోసారి ఆయన తన పాత పంథానే కొనసాగించారు.

# ప్రతి వారం ప్రజల మధ్యనే ఉంటా

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమంలో, నాలుగో శనివారం పీ4 (ప్రజలు, ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యం) కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితేనే సంపద సృష్టి జరుగుతుందని, తద్వారా ప్రజలంతా గౌరవంగా జీవించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ధ

**భూమికి భద్రత.. గత ప్రభుత్వ పాపాల ప్రక్షాళన**

ప్రతి నెలా 9వ తేదీన ‘మీ భూమి – మీ హక్కు’ కార్యక్రమం ద్వారా రైతులకు, యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని సీఎం తెలిపారు. భూమిపై యజమానులకు తిరుగులేని హక్కులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు తమ ఐదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని, రికార్డులను తారుమారు చేసి ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రమాదకర చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా ఇచ్చిందని గుర్తుచేశారు. “రీసర్వే పేరుతో గత ప్రభుత్వం చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములపై కూడా తమ ఫొటోలు వేసుకున్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. తమకు ఇష్టం లేని వ్యక్తుల భూములను, ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అందుకే ఇప్పుడు పటిష్ఠమైన రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ఎక్కడా అవకతవకలకు తావులేకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్ వంటి భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నాం”అని చంద్రబాబు వివరించారు.

**రికార్డు స్థాయిలో రెవెన్యూ సంస్కరణలు**

భూమికి సంపూర్ణ భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, 36 లక్షల మందికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 8,582 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి మొత్తం 56 లక్షల పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చామని, వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని కేవలం రూ.1000కి పరిమితం చేయడం ద్వారా 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చామని చెప్పారు.

గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి లక్షలాది మందికి ఊరట కల్పించామని అన్నారు. శెట్టిపల్లి కంగుంది, వట్టిచెరుకూరు, ముదినేపల్లి వంటి ప్రాంతాల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు. అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురంలో బ్రిటిష్ కాలం నాటి (1908) 22ఏ(1) నిషేధిత భూముల సమస్యను కూడా పరిష్కరిస్తున్నామని, దీని ద్వారా 1410 మందికి చెందిన 56.37 ఎకరాల భూమికి విముక్తి కల్పిస్తున్నామని ప్రకటించారు. “గొడ్డలి పార్టీ తారుమారు చేసిన రికార్డులను ప్రక్షాళన చేసి భూ సమస్యలను కొలిక్కి తెస్తున్నాం” అని ఆయన వ్యాఖ్యానించారు.

**ప్రజల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం**

భూమి భద్రతతో పాటు నీటి భద్రతకు కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం అన్నారు. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, గోదావరి నుంచి వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో వృథాగా కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ కక్షతో కాంట్రాక్టర్‌ను మార్చడం వల్లే పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు ఆలస్యమైందని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఢిల్లీలో సంజీవనిలా పనిచేసిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) రూ.240 కోట్ల వ్యయంతో చేపట్టిన గ్రిడ్ ఆధునీకరణ, 3-ఫేజ్ విద్యుత్ సరఫరా పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీశ్, స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు

- మొదటి పేజి తరువాయి

మూడేళ్ల క్రితం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనను అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆనాటి పరిణామం తనలో విశ్వాసాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఏ తప్పు చేయని తనను కుట్రపూరితంగా అరెస్టు చేసి, 53 రోజుల పాటు జైల్లో నిర్బంధించారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. “నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు. వారి రాక్షస చర్యకు నేను కుంగిపోలేదు, లొంగిపోలేదు. దీనికి కారణం నాకు లభించిన ప్రజా మద్దతు” అని ఆయన తెలిపారు. ఆ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం కోసం నిలబడిన తెలుగు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు చూపిన సంఘీభావం తన జీవితంలో మరువలేనిదని అన్నారు. తనను నిర్బంధించినా, దేశ విదేశాల్లో తన కోసం ప్రజలు ఎత్తిన గొంతును నొక్కలేకపోయారని చంద్రబాబు పేర్కొన్నారు.

2024 ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తమ మద్దతును మరింత బలంగా చాటారని చంద్రబాబు అన్నారు. కక్షసాధింపు రాజకీయాలను ఓడించి,

నిజాన్ని గెలిపించి రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను తనకు అప్పగించారని తెలిపారు. ఆనాటి పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా ‘నిజం గెలిచింది’ పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల కోసం మరింత కష్టపడాలనే సంకల్పాన్ని బలపరిచిందని వివరించారు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలందరి సహకారంతో తెలుగు జాతిని నంబర్ 1 చేయాలనే తన కలను నిజం చేసి తీరుతానని చంద్రబాబు మాట ఇచ్చారు.

# తిరుమల భక్తులకు ఇకపై రూ.10 లక్షల బీమా

శ్రీవారి దర్శనానికి వచ్చి ప్రమాదవశాత్తూ మరణించే భక్తుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని ‘తిరుమల తిరుపతి దేవస్థానం’ (టీటీడీ) బోర్డు నిర్ణయించింది. సహజ మరణం సంభవించినా రూ.2 లక్షలు అందించేలా గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయనుంది. దేశంలోనే తొలిసారిగా ఎల్ఐసీ ద్వారా ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది.

తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరాలను వెల్లడించారు. భక్తులు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. బీమా పథకం అమలుకు టీటీడీ నిధుల నుంచి ఎల్ఐసీకి రూ.2.12 కోట్లు చెల్లించేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సీపీఎస్, ఎన్‌పీఎస్ పెన్షనర్లు, వారి కుటుంబాలకు ఈహెచ్ఎఫ్ సౌకర్యం కల్పించేందుకు రూ.2 కోట్ల యాజమాన్య వాటాకు ఆమోదం తెలిపారు. టీటీడీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 48 మంది ఉద్యోగుల వేతనాలు పెంచాలని నిర్ణయించారు. శ్రీవారి పోటులో లడ్డూల తయారీ వేగం పెంచేందుకు 400 అదనపు అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరుతూ ప్రతిపాదనలు పంపనున్నారు. తిరుమలలోని అన్నప్రసాద కేంద్రం, క్యాంటీన్లు, హోటళ్ల నుంచి వచ్చే ఆహార వ్యర్థాలతో బయోగ్యాస్ తయారు చేయనున్నారు. ఇందుకోసం ప్లాంట్ నిర్వహణ బాధ్యతలను రూ.2.80 కోట్లతో జీపీఎస్ రెన్యువబుల్స్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బందికి రవాణా ఛార్జీల కోసం మూడేళ్లకు రూ.1.60 కోట్లు కేటాయించారు. నారాయణవనంద

ఆలయంలో అమ్మవారి పద్మపీఠానికి బంగారు తాపడం చేయాలని నిర్ణయించారు. చెన్నైలోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభం, బలిపీఠానికి బంగారు తాపడం కోసం రూ.17.05 కోట్లకు ఆమోదం తెలిపారు. తిరుపతిలోని తెలుగు, సంస్కృత అకాడమీకి కేటాయించిన టీటీడీ భవనం లైసెన్స్ గడువును మరో మూడేళ్లు పొడిగించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆమోదించిన రూ.49 కోట్ల ఆర్థిక సహాయంలో రెండో విడతగా రూ.7.56 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించారు.

## మళ్లీ అదే సెంటిమెంట్‌తో... జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టత ఇచ్చారు. నేడు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించిన విషయం తెలిసిందే. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో ‘ప్రజా సంకల్ప యాత్ర’ పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజుల పాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది. ఈ యాత్రలో భాగంగానే ఆయన ‘నవరత్నాలు’ పథకాలను ప్రకటించారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి. మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్ల పాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు. త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్‌మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే ‘పాదయాత్ర 2.ా’తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు.

## ‘ఎంత ధైర్యం?’.. విద్యార్థికి నోటీసులపై సుప్రీంకోర్టు ఆగ్రహం

నిరసనలో పాల్గొన్న ఓ న్యాయ విద్యార్థికి నోటీసులు జారీ చేయడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. విద్యార్థులపై చర్యలు తీసుకోవద్దని సెప్టెంబర్ 1న దేశవ్యాప్తంగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. న్యాయ విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు ఇవ్వడాన్ని తప్పుపట్టింది. ఆ నోటీసులను తర్వాత ఉపసంహరించుకున్నప్పటికీ.. ఈ వ్యవహారం చాలా తీవ్రమైనదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో పాల్గొన్నందుకు విద్యార్థికి ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ విషయం బుధవారం సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం దృష్టికి వచ్చింది. “మేజిస్ట్రేట్ నోటీసులు ఇచ్చే ధైర్యం ఎలా చేశారు? ఏ విద్యార్థిపైనా బలవంతపు చర్యలు తీసుకోవద్దని మేం స్పష్టంగా చెప్పాం. ఆ ఆదేశాలను ఏ మేజిస్ట్రేట్ ఉల్లంఘించకూడదు” అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో విద్యార్థి కార్యకర్త ఆకృతి చౌధరిపై ‘జాతీయ భద్రతా చట్టం’ (ఎన్ఎస్ఏ) ప్రయోగించిన విషయంలో అలహాబాద్ హైకోర్టు కూడా యూపీ అధికారులను తీవ్రంగా మందలించింది. అధికారుల చర్యల వల్ల ఉత్తరప్రదేశ్ ‘ఆర్వెలియన్ డిస్టోపియా’గా మారే పరిస్థితి వస్తుందని హెచ్చరించింది. అధికారులు తమ విధేయత రాజ్యాంగం పట్ల ఉండాలి తప్ప రాజకీయ నేతల పట్ల కాదని స్పష్టం చేసింది. నోయిడా డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ మేధా రూపమ్ ఆమోదించిన ఆకృతి చౌధరి ఎన్ఎస్ఏ నిర్బంధాన్ని సెప్టెంబర్ 2న హైకోర్టు కొట్టివేసింది. ఆమెకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. నిరసనకు సంబంధించిన కేసుల్లో తగిన ఆధారాలు లేకుండానే కఠినమైన ఎన్ఎస్ఏను ప్రయోగించడంపై గౌతమ్ బుద్ధ నగర్ జిల్లా యంత్రాంగం, పోలీసులపై ధర్మాసనం మండిపడింది.

## ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం వడివడిగా అడుగులు వేస్తోంది. రాబోయే ఎన్నికలకు సంబంధించి ఫొటోలతో కూడిన పూర్తిస్థాయి ఓటర్ల జాబితాలను తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎటువంటి లోపాలకు తావులేకుండా పక్కాగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

**ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలు:**

సెప్టెంబర్ 11: ఫొటో సహిత ఓటర్ల జాబితాల ప్రదర్శన

సెప్టెంబర్ 14: పోలింగ్ కేంద్రాల ముసాయిదా (ఐత్ముట్) జాబితా రూపకల్పన

సెప్టెంబర్ 15: పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అధికారిక ప్రచురణ

సెప్టెంబర్ 15, 16: పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, మార్పులు-చేర్పుల వినతుల స్వీకరణ

సెప్టెంబర్ 16: రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమిషన్ అధికారుల సమన్వయ సమావేశం

సెప్టెంబర్ 18: పోలింగ్ స్టేషన్ల జాబితాకు జిల్లా కలెక్టర్ల ఆమోదం

సెప్టెంబర్ 19: ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ.

## తెలుగు రాష్ట్రాలకు రైల్వే శుభవార్త.. కొత్త లైన్లకు కేంద్రం ఆమోదం

- మొదటి పేజి తరువాయి

మీడియాకు వెల్లడించారు. కేబినెట్ నిర్ణయం ప్రకారం, తెలంగాణలోని ఘట్‌కేసర్-కాజీపేట సెక్షన్‌లో నాలుగో లైను నిర్మాణానికి ఆమోదం లభించింది. 110 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ. 2,419 కోట్లు అవుతుందని అంచనా ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ మీదుగా సాగే అరక్కోణం-రేణిగుంట మార్గంలో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో ఆయా మార్గాల్లో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 10,021 కోట్లుగా కేంద్రం పేర్కొంది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. కొత్త లైన్ల నిర్మాణం ద్వారా రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం పెరగడమే కాకుండా, సరుకు రవాణా, ప్రయాణికుల రైళ్ల వేగం కూడా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిని 2029-30 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది.

## స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి

- మొదటి పేజి తరువాయి

ప్రయోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ కార్యకర్తలు గట్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఈరోజు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పేరిట చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల వెనుక స్థానిక ఎన్నికలను తప్పించుకునే కుట్ర ఉందనే అనుమానాలు ఉన్నాయన్నారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని ప్రభుత్వ వర్గాలే చెబుతున్నాయంటే, ఎన్నికలు ఏ రీతిలో సజావుగా జరుగుతాయో అర్థం చేసుకోవచ్చని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం పారదర్శక ఎన్నికలు సాధ్యం కావని... నిత్యం ఏదో ఒక డ్రామా ఆడుతూ, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. గతంలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను తీసుకెళ్లిన చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు అదే 23 సీట్లకు పరిమితం చేసి గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. దౌర్జన్యాలు, అబద్ధాలు ఎల్లకాలం సాగవని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## 53 రోజులు జైల్లో చంద్రబాబు.. 53 కొవ్వొత్తులు వెలిగించిన నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

ఆరోపించారు. ఆ కేసులో చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించారని ఆయన పేర్కొన్నారు. ఆ చీకటి రోజులకు గుర్తుగా, నాటి నిర్బంధాన్ని నిరసిస్తూ 53 కొవ్వొత్తులు వెలిగించినట్లు లోకేశ్ వివరించారు. నాటి సంఘటన ప్రజాస్వామ్యానికే చీకటి రోజు అని, అయితే చివరికి నిజమే గెలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రజల ఆశీర్వాదంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడమే దీనికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం



# కూటమి ఆఫ్ లైన్..!

# వైసీపీ ఆన్ లైన్..!

**కూటమి ఆఫ్ లైన్.. వైసీపీ ఆన్ లైన్..!**

**వాట్సాప్ గ్రూపులకే పరిమితమైన కూటమి ప్రచారం**

**కేంద్ర పథకాలను చెప్పుకోలేని బీజేపీ**

**పవన్ కు ఫ్యాన్స్ ఉన్నా.. సోషల్ మీడియాలో సైలెంట్**

**ఎమ్మెల్యే కార్యక్రమాలకు కూడా ప్రచారం కరువు**

**ప్రతి చిన్న అంశాన్ని వైరల్ చేస్తున్న వైసీపీ**

**కూటమి సోషల్ మీడియా అంతంత మాత్రమే**

**స్థానిక ఎన్నికల వేళ మేల్కొనకపోతే కష్టమే**

**మార్కాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 9**

మార్కాపురం నియోజకవర్గంలో కూటమి సోషల్ మీడియా పూర్తిగా వెనకబడిపోయిందనే చర్చ జోరుగా సాగుతోంది. ప్రభుత్వ పథకాలు, నేతల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో టీడీపీ, జనసేన, బీజేపీ సోషల్ మీడియా టీమ్స్ విఫలమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారంలో ఉన్నా సోషల్ మీడియాలో మాత్రం ప్రతిపక్షంలో ఉన్నట్లు కూటమి వ్యవహరిస్తోందనే టాక్ నడుస్తోంది.

**ఏక్ నిరంజన్ గా బీజేపీ..**

జిల్లా బీజేపీ అధ్యక్షుడు కృష్ణారావు ఒక్కరే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్నారు. పార్టీ తరపున సరైన టీమ్ లేకపోవడంతో బీజేపీ చేసే ప్రతి కార్యక్రమం ఆయన ఫేస్ బుక్ పోస్టులకే పరిమితమవుతోంది. జిల్లా స్థాయిలో బీజేపీ సోషల్ మీడియా వింగ్ నిర్వీర్యంగా మారిందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లోనే ఉంది. కేంద్ర పథకాలను, జిల్లాలో పార్టీ బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మెకానిజం లేకపోవడంతో బీజేపీ గ్రాఫ్ పెరగడం లేదని నేతలే చెబుతున్నారు.

**జనసేనకు ఫ్యాన్స్ ఉన్నారు.. పనిచేసే టీమ్ లేదు..:**

జనసేనకు నియోజకవర్గంలో కార్యకర్తలు, ఫోన్ ఫ్యాన్స్, అభిమానులు ఫుల్లుగా ఉన్నా సోషల్ మీడియాలో మాత్రం నిల్ గా ఉంది. పార్టీ కార్యక్రమాలను, పవన్ కళ్యాణ్ ఆదేశాలను స్థానికంగా ప్రమోట్ చేసే వ్యవస్థ లేకపోవడంతో జనసేన సోషల్ మీడియా అడ్రస్ లేకుండా పోయింది. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు, నియోజవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పుట్టినరోజు, పార్టీ ఆవిర్భావ సభల వంటి కార్యక్రమాలకు కూడా సరైన ప్రచారం లేకపోవడం గమనార్హం. యువత ఎక్కువగా ఉన్న జనసేనలో సోషల్ మీడియా టీమ్ లేకపోవడం వల్ల పార్టీ కార్యక్రమాలు జనాలకు తెలియడం లేదు.

**టీడీపీకి గ్రూపులు ఉన్నా.. ప్రచారం లేదు..**

టీడీపీకి వాట్సాప్ గ్రూపులు, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ అకౌంట్లు ఉన్నా వాటిని సరిగా వాడుకోవడం లేదు. ఏ కార్యక్రమం చేసినా అది గ్రూపులకే పరిమితమవుతోంది తప్ప ప్రజల్లోకి వెళ్లడం లేదు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సి ఉన్నా ఆ దిశగా అడుగులు పడటం లేదు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లు సైలెంట్ గా ఉండటంపై కూటమి శ్రేణులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

**దూసుకుపోతున్న వైసీపీ.. ఆధిపత్యం చాటుతోంది..**

దీనికి భిన్నంగా వైసీపీ సోషల్ మీడియాలో దూసుకుపోతోంది. చిన్న కార్యక్రమం చేసినా దానిని వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ లలో విస్తృతంగా ప్రచారం చేసుకుంటోంది. ప్రతి గ్రామంలో వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లను నియమించుకుని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైసీపీ టీమ్ సక్సెస్ అవుతోంది. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకతను సోషల్ మీడియా ద్వారా బలంగా వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కూటమి పార్టీలు సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి పెట్టకపోతే ఇబ్బందులు తప్పవనే చర్చ నియోజకవర్గంలో వినిపిస్తోంది. ఇప్పటికైనా కూటమి నేతలు మేల్కొని సోషల్ మీడియా టీమ్ లను బలోపేతం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# వైఎస్సార్‌సీపీలో జోష్.. స్థానిక ఎన్నికలకు సై..!

**అధికార పార్టీ దౌర్జన్యాలకు భయపడొద్దు.. అండగా ఉంటా**

**అన్ని స్థానాల్లో పోటీ.. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం -పార్టీ శ్రేణులకు అన్నా రాంబాబు పిలుపు**





**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9**


స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం విస్తృతస్థాయి సమావేశం హోరెత్తింది. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండలాల కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా అన్నా రాంబాబు కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపారు. ప్రతి కార్యకర్త ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

**అధికార పార్టీ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొందాం..**

అధికార పార్టీ దౌర్జన్యాలకు ఏ కార్యకర్తా భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని అన్నా రాంబాబు భరోసా ఇచ్చారు. వైఎస్ జగన్ పొదిలి పర్యటన సందర్భంగా అక్రమంగా కార్యకర్తలపై కేసులు పెట్టారని మండిపడ్డారు.రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని, త్వరలో మనకు మంచి రోజులు వస్తాయని. టీడీపీ నాయకులకు ధీటుగా నిలబడదామని అన్నారు. ప్రజలను మోసం చేసేందుకు అధికార పార్టీ హామీలతో వస్తోంది, ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలు చెప్పండని అన్నా రాంబాబు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి,వైఎస్ఆర్సిపి కొండేపి పరిశీలకులు షంషీర్ అలీ బేగ్, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ చిల్లంచర్ల బాలమురళీకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్. మక్బూల్ భాష, పట్టణ అధ్యక్షులు సలీం,కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి, డాక్టర్ చెప్పలి కనకదుర్గ, మార్కాపురం మండల పార్టీ అధ్యక్షులు చెంచురెడ్డి, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, 18వ బ్లాక్ ఇన్చార్జి సయ్యద్ గఫూర్, సోషల్ మీడియా రఫీ, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి - 83 మందికి రూ.67.88 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి**



**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ సెప్టెంబర్ 09**

ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు తూర్పు నాయుడు పాలెం లోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.67.88 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆపద సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి స్వామి అన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో సుదీర్ఘ కాలం కూటమి ప్రభుత్వమే అధికారంలో కొనసాగుతుందని మంత్రి డా.స్వామి ధీమా వ్యక్తం చేశారు.

# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి





**- జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**

**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ సెప్టెంబర్ 09**

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆదేశించారు. బుధవారం కందుకూరు, అద్దంకి డివిజన్లలోని రెవెన్యూ, సర్వే అధికారులకు కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆమె పాల్గొని వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూతింగ్, ఈ-కేవైసీలో పురోగతి ఉండాలన్నారు. భూ యజమానుల సమక్షంలోనే రీ సర్వే నిర్వహించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలతో పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినందున క్షేత్రస్థాయిలో అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆమె చెప్పారు. డెడ్ లైన్ వరకూ వేచి చూడకుండా రీసర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. మండలాలవారీగా పురోగతిని ఈ సందర్భంగా ఆమె సమీక్షించారు. మ్యుటేషన్లు కూడా సకాలంలో జరగాలన్నారు. నిషేధిత 22(ఏ) జాబితాలో ఉన్న పట్టా భూములను పరిశీలించి త్వరగా క్లియరెన్స్ ఇవ్వాలన్నారు. ' మీకోసం ' రెవెన్యూ అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని చెప్పారు. ఎక్కువ అర్జీలు వస్తున్న మండలాలవారీగా వచ్చే వారం నుంచి ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశీ, డిఆర్ఓ పి.వెంకటరమణ, అద్దంకి ఆర్డిఓ విజయ జ్యోతి కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, సర్వే శాఖ సహాయ సంచాలకులు రమణ, తహసీల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

**-పుట్ట అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా రాష్ట్రీయ పోషణ మాహ్ కార్యక్రమం**

**-తల్లులకు పోషకాహారం, అంగన్వాడీ కేంద్రాల భాగస్వామ్యంపై అవగాహన**



**కందుకూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 9:**

కందుకూరు ప్రాజెక్టు అర్బన్-ఏ సెక్టార్ పరిధిలోని పుట్ట ఏరియా అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ మాహ్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సీడీపీఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ యు. ప్రభావతి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న రాష్ట్రీయ పోషణ మాహ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి అంగన్వాడీ కేంద్రంలో వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి హాజరైన తల్లులకు పోషకాహారం ప్రాధాన్యత, సమతుల్య ఆహారం, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదల తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అవసరమైన పోషకాహారం అందించడంలో తల్లుల పాత్రతో పాటు అంగన్వాడీ కేంద్రాల సేవల్లో తల్లులు చురుకుగా భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల, పోషకాహార స్థితిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు సూచించారు. పోషకాహారంపై కుటుంబ స్థాయిలో అవగాహన పెంపొందించడం ద్వారా చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయకుమారి, గుల్జర్, శ్రీదేవి, షాహినా, ఆయా లావణ్యతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు. తల్లుల భాగస్వామ్యంతో పోషకాహార కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు.

# చంద్రబాబు అరెస్టు చీకటి రోజుకు గుర్తుగా 'నిజం గెలిచింది'

**- కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి**

**-చంద్రబాబు అరెస్టుతో మొదలైన ప్రజా చైతన్యం**

**-వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపింది -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 9 :**

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు బుధవారం రాత్రి 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించారు.చంద్రబాబునాయుడి అరెస్టు రోజును చీకటి రోజుగా గుర్తు చేసుకుంటూ టీడీపీ శ్రేణులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం అప్పటి జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబునాయుడిని అరెస్టు చేసి జైలుకు పంపిందని ఆరోపించారు. ఎలాంటి అవినీతి జరగకపోయినా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును దోషిగా చూపించేందుకు ప్రయత్నించారని విమర్శించారు. 53 రోజులపాటు చంద్రబాబును అక్రమంగా జైలులో నిర్బంధించి ఇబ్బందులకు గురిచేశారని అన్నారు.

**చంద్రబాబుకు ప్రపంచవ్యాప్తంగా సంఘీభావం....**

చంద్రబాబునాయుడు అరెస్టు సమయంలో తెలుగు ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, ప్రజలు సంఘీభావం తెలిపారని నాగేశ్వరరావు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుతో ప్రారంభమైన ప్రజా చైతన్యం క్రమంగా బలపడి, చివరకు జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేంత వరకు కొనసాగిందన్నారు. చంద్రబాబును జైలుకు పంపిన రోజును ప్రజలు ఇప్పటికీ 'చీకటి రోజు'గా గుర్తుపెట్టుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గుండె ధైర్యంతో, ప్రజా బలంతో చంద్రబాబు ముందుకు సాగారని, 2024 ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాన్ని సాధించారని గుర్తుచేశారు.

**అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం....**

చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.చంద్రబాబు అరెస్టు సందర్భంగా ఎదురైన పరిస్థితులు ప్రజల్లో రాజకీయ చైతన్యానికి కారణమయ్యాయని, ప్రజల తీర్పుతో నిజం గెలిచిందని ఎమ్మెల్యే అన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు చర్యలు

**- సి ఎస్ జి. సాయి ప్రసాద్‌తో వీక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు వెల్లడి**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ సెప్టెంబర్ 09**

బుధవారం అమరావతి నుండి చీఫ్ సెక్రటరి జి.సాయి ప్రసాద్ జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటు, ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటు పై జిల్లా కలెక్టర్లతో వీక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకమానికి జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశ్రమల పురోగతి పై వివరిస్తూ జోల్లాలో బిజినెస్ సమ్మిట్ ద్వారా సుమారు 3 నుండి నాలుగు వందల కోట్ల రూపాయల మేర మం.ఓ.యూ జరిగిందని, 52 పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సంబందిత పరిశ్రమల శాఖా సెక్రటరి కి పంపడం జరిగిందని వివరించారు. స్థానికులు పరిశ్రమల స్థాపనకు ఆసక్తి చూపుతున్నరన్నారు. ఔత్సాహిక పారిశ్రామికులను ప్రోత్సాహించే విధంగా జిల్లాలో పలు చర్యలు తీసుకొన్నట్లు ఆయన వివరించారు. నాలుగు పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమములో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఎ.పి.ఐ.ఐ.సి జోనల్ మేనజర్ మదన్ మోహన్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**మాదకద్రవ్యాలకు బానిసలు అవుతే జీవితాలు అధోగతి పాలవుతాయి**






**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదర ద్రవ్యాల వల్ల విద్యార్థుల యువత భవిష్యత్తు అంధకారమవుతుందని స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొడవటి బ్లెస్సింగ్ తన పేర్కొన్నారు. బుధవారం కొమరోలు లోని ఒక ప్రైవేటు కళాశాలలో స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో బ్లెస్సింగ్ టన్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయాలు, మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే చిన్న వయసులోనే వారి ఆరోగ్యాలు పాడవుతాయని,అంతేకాక చదువు కూడా అర్ధాంతరంగా నిలిచిపోతుందని,ఉజ్వల భవిష్యత్తు కూడా అంధకారమవుతుందని తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యావంతులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను అనర్థాలను విద్యార్థులకు వివరిస్తూ వారిని సన్మార్గంలో నడిపిస్తూ వారి ఉద్యోగ భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఆ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఆ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పలువు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 9**

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన జరిగింది. ఈ సంఘటన బుధవారం సాయంత్రం మండలంలోని కుంచేపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. మండలంలోని రాముల వేడుకు చెందిన ఎలీష్ రావ్ అనే వ్యక్తి మోటారు సైకిల్ పై వస్తుండగా, దర్శికి చెందిన గౌతమి విద్యా సంస్థ స్కూల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎలిష్ రావు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న పొదిలి ఎస్ ఐ ఎస్ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సంఘటనపై ఎస్ ఐ రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



# రాష్ట్ర, గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయండి

**గత వైసిపి ప్రభుత్వం కాలాన్ని నేటి కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు గల తేడాను ప్రజలకు వివరించాలి.**

**2014 -19 మధ్య కాలంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి**

**మండల స్థాయి తెలుగుదేశం పార్టీ కన్వీనర్ల సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తో పాటు, గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు.ఈ నెల 9వ తేదీ బుధవారం కొమరోలు లోని కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహ ప్రాంగణంలో మండల స్థాయి కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నదని తెలిపారు. అలాగే గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తమదైన శైలిలో ప్రజా సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని గ్రామాలు 2014 -19 మధ్యకాలంలో ఎంతో అభివృద్ధి చెందాయని, అర్హులైన పేదలకు 10,000 పక్కా గృహాలు మంజూరు చేయించిన ఘనత అశోక రెడ్డి దేనని అలాగే 7000 పైగా సామాజిక పెన్షన్లను మంజూరు చేయించి అన్ని వర్గాల పేద ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. అంతేకాక గ్రామ గ్రామాన వీధి వీధిన సిసి రోడ్ల ఏర్పాటు,డ్రైనేజీలు, చెరువుల మరమ్మతులు, తాగునీటి సౌకర్యాలు, మెరుగుదల, విద్య వైద్య రంగాల అభివృద్ధి తదితర అన్ని రంగాల అభివృద్ధికి శాసనసభ్యులు అశోక్ రెడ్డి అప్పట్లో చేసిన కృషి మరువరానిదని, ఆయన నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి స్వర్ణ యుగాన్ని తలపిస్తుందని ఆయన పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు 2019 ఎన్నికలలో ఓటమిపాలైనప్పటికీ 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మళ్ళీ విజయం సాధించిన ముత్తుముల అశోక్ రెడ్డి తొలి రోజు నుంచే నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉన్నతాధికారుల సహకారంతో ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన శాసనసభ సమావేశాలకు హాజరవుతూ నియోజకవర్గ అభివృద్ధికి





నిధులు సమకూర్చేందుకు వెళుతున్నప్పటికీ ఆయన సూచన సలహాల మేరకు ఆయన సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కొమరోలు మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలు, సర్పంచుల స్థానాలు కైవసం చేసుకునేందుకు పార్టీ నేతలు కార్యకర్తలు కన్వీనర్లు కృషి చేయాలని కోరారు. నాయకుడు అనిపించుకోవాలంటే ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారాన్ని కృషి చేస్తూ ఉండాలని అప్పుడే ఆ నాయకుని పై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని అలాంటి వారే ఎన్నికలలో విజయం సాధిస్తారని ఆయన తెలిపారు.ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకుడు కార్యకర్త కన్వీనర్ తదితరులు అందరు ఇప్పటినుంచే గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల మధ్యన ఉంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అలాగే గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన

కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రతి సామాన్య కార్యకర్తలు కూడా తన కుటుంబ సభ్యునిగా భావిస్తూ ఆదరణ, ఆప్యాయత చేరదీస్తూ వారి సమస్యలు సానుకూలంగా వింటూ వాటి పరిష్కారాన్ని కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. కొమరోలు మండల అభివృద్ధికి శాసనసభ్యులు అశోక రెడ్డి చేసిన, చేస్తున్నకృషి మరువరానిదని గతంలో ఏ శాసనసభ్యులు కూడా చేయలేని అభివృద్ధిని శాసనసభ్యులు అశోక్ రెడ్డి చేసి చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో తామంతా నడుస్తూ అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కొమరోలు పట్టణంలో తాగునీటి సౌకర్యం పరిష్కరించేందుకు రైతన్నల సమస్యల పరిష్కారానికి, రైతులకు సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా రెండవ దశలో కొమరోలు మండలానికి కూడా సాగు తాగునీరు సౌకర్యం కలుగుతుందని తద్వారా ప్రజలకు రక్షిత తాగునీరు అందుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వెలుగొండ ప్రాజెక్టు నీరు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని 12 ఎంపీ స్థానాలు 14 సర్పంచ్ల స్థానాలు ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీ గెలుచుకునేందుకు అందరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఆ కార్యక్రమంలో కొమరోలు మాజీ వార్డ్ మెంబర్ షేక్ సుభాని, అన్ని గ్రామ పంచాయతీల తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు సారే ఎల్లాలు నాయుడు,ఊస రాముడు , షేక్ మస్తాన్, పేరాల లక్ష్మీనరసయ్య, సుబ్బరాయుడు,,వెంకటయ్య,, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జ్యోతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు చీకటి రోజులకు గుర్తుగా కొవ్వొత్తుల ప్రదర్శన

**-కందుకూరులో టీడీపీ ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' కార్యక్రమం**

**-'జై చంద్రబాబు' నినాదాలతో మార్మోగిన కందుకూరు**



**కందుకూరు, సెప్టెంబర్ 9 (పెన్ పవర్):**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టై జైలులో గడిపిన రోజులను గుర్తు చేసుకుంటూ కందుకూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. టీడీపీ అధిష్ఠానం పిలుపు మేరకు, కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో నిర్వహించిన 'నిజం గెలిచింది' కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొవ్వొత్తులు చేతబట్టి ర్యాలీగా పాల్గొన్న టీడీపీ శ్రేణులు 'జై తెలుగుదేశం.. జై చంద్రబాబు', 'సైకో పీడ వదిలింది.. నిజం గెలిచింది' అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబునాయుడి అరెస్టు సమయంలో నెలకొన్న రాజకీయ పరిణామాలను గుర్తు చేసుకుంటూ నాయకులు కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు.

**అరెస్టే వైసీపీ పతనానికి నాంది...:** ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు కారణమయ్యాయని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయానికి నాంది పలికిందని వారు అన్నారు.


జగన్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తమ తీర్పును స్పష్టంగా ఇచ్చారని, ఫలితంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.

**అభివృద్ధి పనులతో ప్రజల విశ్వాసం...**

రాజధాని అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులతో పాటు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా చంద్రబాబునాయుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, ఏఎంసీ డైరెక్టర్ మాదాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, క్లస్టర్ ఇన్‌చార్జిలు వడ్డేళ్ల రవిచంద్ర, గొంది నరసింగరావు, పట్టణంలోని పలు వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడనా తెలుగు పాట కోసం.. కరోకే మాధ్యమం ద్వారా గాయనీ గాయకుల ఎంపిక

**- ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్**






**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 09**

ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర ప్రదేశ్ 5,6 తేదీలు డిసెంబర్ 2026 లో నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఒంగోలు ప్రాంగణం లో నిర్వహిస్తున్న నాలుగవ ప్రపంచ తెలుగు మహా సభలు - బాలలు సందర్భంగా దివ్యశ్రీ డా.భానుమతి రామకృష్ణ వేదికపై 16 ఏళ్ల లోపు బాల బాలికలకు పాడనా తెలుగు పాట ( కరోకే మాధ్యమం ద్వారా) కార్యక్రమం రెండు రోజుల పాటు పరిషత్తు నిర్వహించ నున్నదని అధ్యక్షులు డా గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ప్రాథమిక పరిశీలన, ఎంపిక కై కరోకే మాధ్యమం ద్వారా రెండు గీతాల్ని రికార్డు చేసి ఈమెయిల్ ద్వారా జొన్నలగడ్డ వల్లీ శ్రీవిద్య కి 30 సెప్టెంబర్ లోపున పంపాలని కోరారు. ఎంపిక అయిన వారికి సమాచారం నేరుగా 15 అక్టోబర్ లోపున తెలియజేయబడుతుందని తెలిపారు. ఎంపిక అయిన వారు రెండు గీతాలు సోలో, యుగళ గీతం లో పాడవలసి వుంటుందని, తెలుగు సాహిత్య , సంగీత విలువలు ఉన్న గీతాలు పాడాలని, అశ్లీలమైన గీతాలు , జాతీయ సమైక్యత కు విఘాతం కల్గించే గీతాలు పాడరాదని సూచించారు. ఎంపిక కాబడిన వారికి స్థానిక డార్మంటరీ సదుపాయం, స్థానిక రవాణా సౌకర్యాలు అందజేయబడతాయని తెలిపారు.వేదికపై ప్రశంసా పత్రము, శాలువా, పతకము తో సత్కారం ఉంటుందని కార్యదర్శి రెడ్డప్ప ధవేజి, సమన్వయ కర్తలు డా. కే . మురళీ ధర్ రెడ్డి, కోగంటి శ్రీకాంత్ లు తెలిపారు.

# వార్డుల పునర్విభజన లోపాలు సవరించాలి

**సిపిఎం డిమాండ్**



**ఒంగోలు టౌన్, పెన్ పవర్ సెప్టెంబర్ 09**

ఒంగోలు నగర పాలక సంస్థ వార్డుల పునర్విభజనలో లోపాలను సవరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ నెల 5న విడుదల చేసిన పునర్విభజన నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు, సూచనలతో కూడిన మెమొరాండాన్ని బుధవారం మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వివేకానంద కు అందజేశారు. వార్డుల సరిహద్దులు శాస్త్రీయంగా, ప్రజలకు సౌలభ్యంగా ఉండాలని కోరారు. వార్డుల సరిహద్దుల్లో కాలనీల పేర్లు, ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన భౌగోళిక గుర్తులను స్పష్టంగా నమోదు చేయలేదని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. కొన్ని డివిజన్లలో అధికార పార్టీకి అనుకూలంగా ఉండేలా మార్పులు చేసినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. 33, 2వ డివిజన్లలో ఐదు శివారు కాలనీలు, గ్రామాలను కలపడంతో పరస్పర సంబంధం లేని ప్రాంతాలు ఒకే డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు. 33వ డివిజన్ పరిధిని సుమారు మూడు కిలోమీటర్ల మేర విస్తరించడం కూడా సరైన విధానం కాదన్నారు. 43వ డివిజన్ సరిహద్దుల్లో 'ఓల్డ్ మైనింగ్ ఆఫీస్' వంటి స్పష్టమైన గుర్తులను నమోదు చేయాలని సూచించారు. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమేనని, నోటిఫికేషన్‌లో ఇంకా అనేక లోపాలు ఉన్నాయని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలని,వార్డుల సరిహద్దులను ప్రజలకు అర్థమయ్యే భాషలో నిర్ణయించాలని సిపిఎం కోరింది. పునర్విభజన వివరాలను వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచి ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించాలని డిమాండ్ చేసింది. జనాభాతో పాటు ఓటర్ల సంఖ్యను కూడా పరిగణనలోకి తీసుకుని డివిజన్లను సమతుల్యంగా ఏర్పాటు చేయాలని సూచించింది. కొన్ని డివిజన్లు చిన్నవిగా, మరికొన్ని పెద్దవిగా ఉన్నాయని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా పునరావృతం చేయరాదని పేర్కొంది. నగరంలో ఇంటి నంబర్ల కేటాయింపు ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని సిపిఎం నాయకులు తెలిపారు. ఇంటి నంబర్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత వార్డుల పునర్విభజన చేపడితే ప్రజలకు గందరగోళం ఉండదన్నారు. మొత్తం ప్రక్రియను మరోసారి సమగ్రంగా పరిశీలించి, ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయ పద్ధతిలో డివిజన్ల పునర్వ్యవస్థీకరణ చేయాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, నగర నాయకులు సయ్యద్ హుస్సేన్, టి.మహేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా దివి రవీంద్రనాథ్ జన్మదిన వేడుకలు

## -అన్నదానం.. పండ్ల పంపిణీ.. సేవా కార్యక్రమాలతో సందడిగా వేడుకలు

## -పేదలు, రోగులు, మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు సేవలు








**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 9:**
కందుకూరు మాజీ సర్పంచ్ స్వర్గీయ దివి పిచ్చయ్య చౌదరి కుమారుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు దివి రవీంద్రనాథ్ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం కందుకూరులో ఘనంగా నిర్వహించారు. దివి కుటుంబ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని రవీంద్రనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌లో మూడు పూటలా పేదలకు ఉచితంగా అన్నదానం చేయడంతో పాటు స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వారికి పండ్లను పంపిణీ చేశారు. అలాగే కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం నిర్వహించి, స్వీట్లు, పండ్లను అందజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలను నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణీ, డాక్టర్ శకుంతల, ప్రకాశం జిల్లా టీడీపీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు మండలం మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు, కందుకూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు, తెలుగురైతు కమిటీ మీడియా కో-ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు, టీడీపీ కార్యకర్తల శిక్షణ శిబిరం మాజీ కో-ఆర్డినేటర్ కాకర్ల మల్లిఖార్జునరావు, మాజీ కౌన్సిలర్ పొడపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తెలుగుమహిళా నాయకురాళ్లు ఈదర అరుణ, చల్లా కృష్ణవేణి, రాయి పద్మ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మురారీశెట్టి వెంకట సుబ్బారావు, శివాలయం మాజీ చైర్మన్ సీతిరాళ్ల గోపాల్, బొమ్మిశెట్టి రామకోటయ్య, పబ్బిశెట్టి వరదరాజా, ఇస్కాల మధు, ముక్కాల మయూరినాథ్, దివి మాధవరావు, తలపనేని నరసింహారావు, సంగా రాము, గుళ్లా నరసింహారావు, నల్లూరి చంద్ర, నలమోతు శ్రీహరి, దివి శ్రీనివాసరావు, కొల్లూరి రమేష్, మందలపు రామారావు, భూమిరెడ్డి మల్లిఖార్జునరెడ్డి, నల్లూరి రామకృష్ణ, రాళ్లపాడు ప్రాజెక్టు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాకుమాని మాధవరావు, గోవిందరావు, దగ్గుమాటి మహేంద్ర తదితరులు పాల్గొని దివి రవీంద్రనాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ధరల నియంత్రణ చేయాలి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 9**
కూలి నాలి చేసి బ్రతుకిడుస్తున్నా పేద, మధ్య తరగతి కుటుంబాలను భారంగా మారిన అధిక ధరలను ప్రభుత్వం నియంత్రణ చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అధిక ధరలకు వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాన్యుల జీవితాలు ఛిద్రం అయ్యాయని, పప్పు, ఉప్పు, కంది బ్యార్లు కూడా కొనలేని స్థితిలో ప్రజలు అల్లాడుతున్నారని, అర్ధకాలితో నిత్యావసరాలు కొనలేక సతమతం అవుతున్నారని అన్నారు. చాలి చాలని వేతనాలతో అల్లాడుతున్న ప్రజలకు భరోసా ఇవ్వలేక కూటమి ప్రభుత్వం చేతులు ఎత్తి వేసిందని విమర్శించారు. నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ ప్రజలకు మంచి చేస్తామని చెప్పి మాయమాటలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తుందని, ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం గద్దె దిగక తప్పదన్నారు. గ్యాస్ మండనంటుంది, పప్పు అంద నంటుంది, ఉల్లి కొండ ఎక్కిందని విమర్శించారు. అధిక ధరలను ప్రభుత్వం నియంత్రించకుంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రాన్ని కార్యాలయంలో వి ఆర్ ఓ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో మన్నే సాంబశివరావు, షేక్ నూర్జాహన్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం






**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 9**
మండలం లోని చింతల మరియు జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ పత్తి పంటను సందర్శించి బెట్ట నివారణ చెర్యలలో భాగంగా 13. 0.45 లేదా 19.19.19 1కేజీ ఎకరానికి పై పాటుగా పిచికారీ చేసినట్లయితే పంటను 15 రోజుల వరకు కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే ఇప్పటి వరకు సాగు చేసిన ప్రతి పంటను ఈ -పంట నమోదు చేసుకొని అలాగే ఎక్స్కైకీస్ కూడా తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట నమోదు సంఖ్య చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ పరిపూర్ణ, రవి కుమార్ రైతులు పాల్గొన్నారు.

# ఆర్డీవో ఆఫీస్ వద్ద దీక్ష చేస్తున్న బాధితులకు అండగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 9**
మార్కాపురం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద గత మూడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బాధిత కుటుంబాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పరామర్శించారు. బాధితులు తర్లుపాడు మండలం, బుడ్డపల్లి గ్రామానికి చెందిన బండారు అంజమ్మ, ఆమె భర్త శ్రీనివాసులు. ప్రస్తుతం వారు మార్కాపురం మండలం రాయవరం రైల్వే స్టేషన్ దగ్గర బ్రిడ్జి కింద జీవనం సాగిస్తున్నారు. తమ భూమి విషయంలో మోసం జరిగిందని, గత కొన్ని నెలలుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించకపోవడంతోనే నిరాహార దీక్షకు దిగామని బాధితులు డాక్టర్ వలికి తెలిపారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం నుండి నోటీసులు కూడా జారీ అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, బాధితుల సమస్యను పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు. వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం





**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 9**
గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు ప్రతి కుటుంబంలో సమతుల్య, పోషకాహారాన్ని అలవర్చుకోవాలని వెలిగండ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ షేక్ ఆశాబేగం సూచించారు. మండల కేంద్రంలోని సి.ఎస్.పురంలో బుధవారం సిడిపిఓ షేక్ ఆశాబేగం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లులకు పోషకాహారం, సమతుల్య ఆహారం, రక్తహీనత నివారణ, పిల్లల ఎదుగుదల, ప్రారంభ బాల్య వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ షేక్ ఆశాబేగం మాట్లాడుతూ స్థానికంగా అందుబాటులో ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా కుటుంబ పోషకాహారాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై తల్లులు నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వారికి అవసరమైన పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారం అందించే కేంద్రాలుగా కాకుండా పోషణ, ఆరోగ్యం, సంరక్షణ, బాల్య విద్యకు కేంద్రాలుగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. మన అంగన్వాడి... మన బాధ్యత అనే భావనతో ప్రజలు అంగన్వాడి కేంద్రాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించి 2027 నాటికి మరింత ఆరోగ్యవంతమైన పోషక సమృద్ధి కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు పోషణతో ఆరోగ్యం... ఆరోగ్యంతో అభివృద్ధి అనే సందేశంతో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు తల్లులు గర్భిణీలు బాలింతలు చిన్నారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాసరావు



**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 9**
మండలంలో పోలింగ్ స్టేషన్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎండిఓ శ్రీనివాసరావు మండలంలోని మల్లవరం, జువ్వలేరు, ఓబులక్కపల్లి తదితర గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను ఆయన పరిశీలించారు. అలాగే ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బిఎల్ఓ లను అవసరమైన సలహాలు, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో మల్లవరం, ఓబులక్కపల్లి పంచాయతీల కార్యదర్శిలు మారెళ్ళ పద్మ, నక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వేమిరెడ్డి అందరివాడు

## -ప్రజాసేవలో తరిస్తున్న మంచిమనిషి ప్రభాకర్ రెడ్డి

## -అలాంటి మహోన్నత వ్యక్తిపై అసత్య ఆరోపణలా ?

## -రాజకీయ ఉనికికోసమే ఎంపీ గారిపై బురద జల్లుతున్నారు

## -ఎంపీపై వైసిపి నేతల ఆరోపణలను ఖండించిన కందుకూరు టిడిపి నేతలు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 9:**
నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై వైసీపీ నేతలు అనిల్ కుమార్ యాదవ్, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో... స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నేతలు మాట్లాడుతూ.... వీపిఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య, వైద్యం, వాటర్ ప్లాంట్ లు, దేవాలయాల నిర్మాణం, దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాల పంపిణీ, బ్రిడ్జిల నిర్మాణం, అనాథ శరణాలయాలకు సహకారం, వసతుల ఏర్పాటు, కార్యక్రమాలకు విరాళాలు అందించటం ఇలా ఎన్నో మంచి పనులను నిర్వహిస్తున్న గొప్ప వ్యక్తులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు అని కొనియాడారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ సమాజ సేవ చేస్తున్నారని వారు పేర్కొన్నారు. వేమిరెడ్డి క్యారెక్టర్ ఎలాంటిదో అందరికీ తెలుసని, అన్ని రాజకీయ పార్టీల వారికి సహాయం చేసే పెద్ద మనసున్న వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని తెలిపారు.
అలాంటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన ప్రభాకర్ రెడ్డి పై, వైసీపీ నేతలు అనిల్ కుమార్ యాదవ్, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వేలాదిమంది అభిమానుల మనసులను గాయపరిచాయని అన్నారు. క్వార్ట్జ్ పరిశ్రమ విషయంలో వారు ఎంపీ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, రాజకీయ ఉనికి కోసం ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సంపాదన కోసం వేమిరెడ్డి రాజకీయాల్లోకి రాలేదని, ఆయనకు వ్యాపారాలు కొత్తేమీ కాదని నేతలు మాట్లాడారు. జగన్ మెప్పుకోసం ఎంపీ పై ఆరోపణలు చేస్తే... ప్రజల్లో చులకన అయిపోతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయటం చేతగాని అనిల్ కు, అందరివాడిగా ప్రశంసలు అందుకుంటున్న వేమిరెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత లేదని నేతలు విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో అన్ని దోచుకుని, కోట్లు సంపాదించి, బెట్టింగ్ బంగార్రాజుగా పేరు తెచ్చుకున్న అనిల్... ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని నేతలు ఘాటుగా హెచ్చరించారు. కందుకూరు నియోజకవర్గంలో ఉలవపాడు మండలం కృష్ణాపురం వద్ద ఉప్పుటేరుపై బ్రిడ్జి నిర్మాణానికి 40 లక్షలు, పెద్దపట్టపుపాలెం వద్ద మరో బ్రిడ్జికి 20 లక్షలు, నాలుగు వాటర్ ప్లాంట్లు, కందుకూరులో అంకమ్మ ఆలయ నిర్మాణానికి 50 లక్షలు, 200 మందికి పైగా బ్యాటరీ ట్రై సైకిళ్లు ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన గొప్పవ్యక్తి వేమిరెడ్డి అని అన్నారు. అవినీతి దరిచేరని ప్రభాకర్ రెడ్డి అంటే అందరూ గౌరవిస్తారని, ప్రజలు గత ఎన్నికల్లో కొట్టిన దెబ్బకు అనిల్ కుమార్ చెన్నై పారిపోయి, ఇప్పుడు వచ్చి లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు ఎంత మాత్రం నమ్మరని టిడిపి నేతలు అన్నారు. అనిల్, ప్రసన్నకుమార్ లాంటివారి ఉడత బెదిరింపులకు, తాటాకు చప్పుళ్ళకు బెదిరేవారు ఎవరూ లేరని, ఇకనైనా ఎంపీ పట్ల అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని కందుకూరు టిడిపి నేతలు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ రూబీ, మద్దసాని మహేంద్ర, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు రాయపాటి శ్రీను, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, పార్టీ నాయకులు వడ్డేళ్ళ రవిచంద్ర, ముచ్చు వేణు, సవిడిపోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, పసుపులేటి రమణయ్య, కొచ్చర్ల శ్రీను, చుండూరి శ్రీను, గుమ్మా శివ, మమ్ముత్ షా, చింతల సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిందాల్ ఐరన్ ఓర్ కంపెనీ కార్యకలాపాలను వెంటనే నిలిపి వేయాలి

## - మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్





**ఒంగోలు టౌన్, పెన్ పవర్ సెప్టెంబర్ 09**
యరజర్ల సమీపంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న జిందాల్ ఐరన్ ఓర్ కంపెనీ ప్రాజెక్ట్‌పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా పనులు ప్రారంభిస్తున్నారని, దానిని వైసీపీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల వాతావరణం, ప్రజల జీవనప్రమాణాలు పూర్తిగా దెబ్బతింటాయని పేర్కొన్నారు. యరజర్ల , సమీప గ్రామాల ప్రజలు ఆ ప్రాంతంలో జిందాల్ ఐరన్ ఓర్ కంపెనీ కార్యకలాపాలు నిరసిస్తూ ఆందోళన చేశారు. వారి నిరసనకు వైసీపీ పక్షాన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ , వామపక్ష పార్టీలు మద్దతు పలికారు. కంపెనీ ప్రతినిధులకు వినతిపత్రం అందజేయటానికి వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ప్రజలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామానికి ప్రధాన నీటి వనరైన కొండ ప్రాంతాన్ని ఆనుకుని ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో తాగునీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పశువులు, గొర్రెలను మేపుకునే మేత స్థలాలు కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల అటు ప్రభుత్వానికి గానీ, ఇటు స్థానిక ప్రజలకు గానీ ఎలాంటి ఆదాయం రాదని, కేవలం కంపెనీ ప్రయోజనాల కోసమే దీన్ని ముందుకు తెస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి ఐరన్ ఓర్ కార్యకలాపాలు నిలిపివేసి గ్రామ భవిష్యత్తును, ప్రజల జీవనోపాధిని కాపాడాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీయే నిర్వహించాలి

## ఎస్.డబ్ల్యూ.ఎఫ్,సిఐటియు నాయకుల నిరాహార దీక్ష




**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9**

ఏపీఎస్ఆర్టీసీలో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సులను నేరుగా ఆర్టీసీ సంస్థ ద్వారానే నిర్వహించాలని, ఇప్పటికే మూసివేసిన ఐదు డిపోలను వెంటనే తెరిపించాలని, నెల్లూరు–2 డిపోను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మార్కాపురం జిల్లా డిపిటిఓ కార్యాలయం ఎదుట ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. నెల్లూరు–2 డిపో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న ఉద్యమానికి సంఘీభావంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ దీక్షను మార్కాపురం జిల్లా కమిటీ నిర్వహించింది. జిల్లా అధ్యక్షుడు పీరావలి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దీక్షను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జి. బాలనాగయ్య ప్రారంభించారు. ఆర్టీసీలో విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీయే నిర్వహించాలని చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రఫీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడానికే ఎలక్ట్రిక్ బస్సులను పినాకిల్ సంస్థకు అప్పగిస్తున్నారని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు కా. సుబ్బరాయుడు, మున్సిపల్ యూనియన్ నాయకులు సలాం, పొదిలి డిపో కార్యదర్శి జి. వేణుగోపాల్, జిల్లా సహాయ కార్యదర్శి జి. విజయలక్ష్మి, మార్కాపురం, కనిగిరి డిపోల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసులు మరియు గౌరవాధ్యక్షులు బ్రహ్మానందం నాయకత్వం వహించారు.

# తెలుగు దేశ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి అన్ని విధాల సాధ్యం

## మండల దేశం నాయకులు స్పష్టం



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 9**

రాష్ట్రంలోని తెలుగుదేశ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి అన్ని విధాలా సాధ్యపడుతుందని తెలుగుదేశం నాయకులు స్పష్టం చేశారు. బుధవారం నాడు పట్టణంలోని నవాబ్ మిట్ట లో తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, నాయకులు ఎం. గౌస్ బాషా, వరి కుంట్ల అనిల్ కుమార్, షేక్ . కాలే షా తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15వ తేదీ లోపు రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి






**అర్ధవీడు, పెన్ పవర్, సెప్టెంబర్ 9**

ఈనెల 15వ తేదీ లోపు రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్ తెలిపారు. అర్ధవీడు మండలంలోని మొహిద్దిన్ పురం, అయ్యవారిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్ నిర్వహించారు. పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు సెప్టెంబర్ 15 లోపు సంబంధిత రైతుసేవ కేంద్రం సిబ్బంది ద్వారా చేయించుకోవాలని, అప్పుడు మాత్రమే ఇన్సూరెన్స్, పంట నష్టం మొదలైన పథకాలు వర్తిస్తాయని తెలిపారు. బోర్లలో నీరు సమర్థవంతంగా వినియోగించటానికి రైతులు డ్రిప్ ఇరిగేషన్ అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం రైతులతో కలిసి వరి పంట క్షేత్ర సందర్శన చేసి జింక్ లోప నివారణకు లీటర్ నీటికి 2 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు బెట్ట పరిస్థితులని అధిగమించుటకు ఎకరాకు కేజీ చొప్పున 13.0.45(పొటాషియం నైట్రేట్ )పిచికారి చేయవలసినదిగా రైతులకి సూచించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ లు రంగనాయకులు, హస్మత్ మరియు రైతులు పాల్గొన్నారు.

# పూల సుబ్బయ్య వెలిగొండ ఫీడర్ కెనాల్‌లో గల్లంతైన వ్యక్తి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన మార్కాపురం పోలీసులు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 9**

ఈ నెల 5వ తేదీన పూల సుబ్బయ్య వెలిగొండ ఫీడర్ కెనాల్ వద్ద నీటిని చూసేందుకు వెళ్లిన దోర్నాల మండలం కటకానిపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రాజ్‌కుమార్ (23), పుప్పాల వినయ్‌కుమార్ (23) ప్రమాదవశాత్తు కాలువలోకి జారిపడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్. ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరంగా చేస్తున్నారు. ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన గజ ఈతగాళ్లు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను తో పాటు మనుషులు వెళ్లి గాలించడానికి వీలులేని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ నెల 6వ తేదీ ఉదయం నుంచి వెలిగొండ ఫీడర్ కెనాల్‌తో పాటు నల్లమల్లసాగర్‌లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, 7వ తేదీ సాయంత్రం పుప్పాల వినయ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మరో వ్యక్తి పుప్పాల రాజ్‌కుమార్ ఆచూకీ కోసం ప్రస్తుతం 15 మంది ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, నాలుగు డ్రోన్ల సహాయంతో నల్లమల్లసాగర్ పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. అదనంగా, మరో 15 మంది సభ్యులతో కూడిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ఈరోజు అక్కడికి చేరుకుని గాలింపు, సహాయక చర్యల్లో పాల్గొననుంది. నల్లమల్లసాగర్‌లోకి ఇటీవల కొత్తగా నీరు చేరడంతో, గతంలో చెట్లు, ముళ్లకంచెలు, దట్టమైన ముళ్లపొదలు ఉన్న ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలు క్లిష్టంగా మారినప్పటికీ, ఎస్‌డీఆర్ఎఫ్ మరియు పోలీసు సిబ్బంది అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రాజ్‌కుమార్ ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలను నిరంతరాయంగా కొనసాగిస్తూ, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు కాలువ,సాగర్ పరిసర ప్రాంతాలకు అనవసరంగా వెళ్లవద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నీటిలోకి దిగడం లేదా సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని పోలీసులు సూచించారు. పిల్లలు, యువత నీటి ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 9**

రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో విశాఖపట్నం మేయర్ పదవిని వైసీపి దక్కించుకొనేలా నాయకులు ,కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు ,కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పిలుపునిచ్చారు జిల్లా పార్టీ కార్యాలయంలో వైసీపి విస్తృత స్థాయి సమావేశం బుధవారం జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ వచ్చే కార్పోరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఎలాగైనా గెలిపించుకునేందుకు అధికార పార్టీ కుట్ర పన్నుతుందని పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు విశాఖ పట్నం కార్పొరేషన్ ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్పోరేషన్ లోని 120 వార్డులు వైసీపి కైవసం చేసుకొనేలా కృషి చేయాలన్నారు .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ,సూపర్ సిక్స్ వైఫల్యాలను ప్రజలోకి తీసుకెళ్లాలని కోరారు .నవరత్నాలు ద్వారా వైసీపి ప్రభుత్వం అన్ని వర్గాల వారు ఆర్థికంగా బలపడేలా పనిచేసిందన్నారుఅమ్మఒడి విద్యాదీవెన ,రైతుభరోసా ,జగనన్న కాలనీలు ,నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు ,వైద్యశాలలు అభివృద్ధి చేసినట్లు తెలిపారు రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు .సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో తో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పథకాలు అమలులో వైఫల్యం చెందిందన్నారు మహిళాశక్తి క్రింద మహిళలకు ఇస్తామన్న నెలకు 1500 రూపాయలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు .నిరుద్యోగభృతి 3 వేలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు 50 సంవత్సరాలు దాటిన ఎస్సి ,ఎస్టీ ,బిసి లకు ఇస్తామన్న పింఛన్లు నేటి వరకు ఇవ్వలేదని చెప్పారు డిఎస్సి 2025 లో స్పోర్ట్స్ కోటాలో అనర్హులకు టీచర్ ఉద్యోగాలు ఇచ్చి అర్హులకు అన్యాయం చేసిందని ఆరోపించారు వైసీపి అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ కోసం కష్టపడిన నాయకులు ,కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా కల్పించారు .ఈ సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ,ఎంపీ గొల్లా బాబురావు ,మాజీ ఎంపీ బొత్స ఘాన్సీ మాజీ ఎమ్మెల్యే లు తైనాల విజయ్ కుమార్ తిప్పాల నాగిరెడ్డి ,దేవన్ రెడ్డి ,వాసుపల్లి గణేష్ ,మొల్లి అప్పారావు ,వెంకట్రామయ్య ,జిల్లా మహిళా అధ్యక్షురాలు పి రమణీ కుమారి ,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యవసర ధరలు తగ్గించాలి

## ఎస్ కె వై పెద్ద మస్తాన్

**సి.ఎస్.పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 9**

నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనం భారంగా మారుతోందని నిత్యవసర సరుకులు తగ్గించాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కె వై పెద్ద మస్తాన్ డిమాండ్ చేశారు నిత్యావసర ధరల పెరుగుదలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలోని సి ఎస్ పురం బస్టాండ్ సెంటర్ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద మస్తాన్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతున్నప్పటికీ పేదలు, రైతులు, కార్మికులు, కూలీలు, చిరు వ్యాపారుల ఆదాయాలు మాత్రం అందుకు అనుగుణంగా పెరగడం లేదన్నారు. దీంతో కుటుంబాల నెలవారీ బడ్జెట్ తారుమారై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చక్కెర, కందిపప్పు, పామాయిల్, బెల్లం, కొబ్బరి, బియ్యం తదితర నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు, దళారీ వ్యవస్థ, బ్లాక్ మార్కెట్ కారణంగా ధరలు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు కిరాణా దుకాణాల్లో ఒకే సరుకుకు ఒక్కో చోట ఒక్కో ధర ఉండటంతో వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ప్రతి కిరాణా దుకాణంలో నిత్యవసర సరుకుల ధరల పట్టికలను ఏర్పాటు చేసి అధిక ధరలను విక్రయించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు వర్షాలు లేక ఎండలు తీవ్రంగా ఉండడంతో గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులు తగ్గిపోయి అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు




ఇటువంటి పరిస్థితులలో పేదలను ఆదుకునేందుకు రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు పండించిన పంటలను దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ సరుకులు నిలువ చేసి ధరలు పెరిగిన సమయంలో విక్రయిస్తూ లాభాలు పొందుతున్నారు దళారి వ్యవస్థను నియంత్రించి రైతులకు వినియోగదారులకు న్యాయం చేయాలన్నారు పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుదలతో రవాణా ఖర్చులు అధికమై నిత్యవసర సరుకుల ధరలపై కూడా ప్రభావం పడుతుందన్నారు పెట్రోల్ డీజిల్ పనుల భారాన్ని తగ్గించి రవణా ఖర్చులను నియంత్రించడం ద్వారా నిత్యావసర ధరలు తగ్గించవచ్చు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ప్రజల సమస్యలపై సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎస్ కె మౌలాలి, మండల జాయింట్ సెక్రెటరీ గువ్వల నరసింహం, సవరం రమేష్, సవరం రమణయ్య, నల్లగట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కేసులు చంద్రన్న మీద నిలవలేదు

## టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 9**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై గొడ్డలి పార్టీ అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసి నేటికీ మూడేళ్లు పూర్తయ్యిందని, చీకటి కేసులను చేదించుకుని వెలుగై చంద్రన్న నిప్పుల బయటికి వచ్చారని నిజం గెలిచిందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి 53 దీపాలను వెలిగించి నిజం గెలిచిందని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మననేత చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితం రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి త్యాగం చేసారని, అక్రమంగా 53రోజులు జైల్లో పెట్టిన ముత్యంల బయటికి వచ్చారని, ఈడి క్లీన్ చీట్ ఇచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అన్యాయం, అక్రమాలకు ప్రజలు బుద్ధి చెప్పి కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,నాయకులు తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, పొట్ల గోవిందు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎల్ నినో పట్ల అప్రవత్తంగా ఉండాలి



**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 9**

రైతులు ఎల్ నినో ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రాధా చెప్పారు. బుధవారం నాడు మండలంలోని ఏలూరు గ్రామంలో వ్యవసాయ శాఖ, ఆత్మ ల సౌజన్యంతో ఎల్ ని నో ప్రభావం-ప్రత్య మాయ పంటలు సాగు పై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు రాధ మాట్లాడుతూ రైతులు సాగు చేయాల్సిన పంటలు పట్ల వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త టీ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులలో ప్రత్య మాయ పంటల సాగుపట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి శ్రీనివాసులు, ఆత్మ బిటిఎం వై నాగభూషణం, ఆయా శాఖలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబూలాల్‌కు ట్రై సైకిల్ పంపిణీ



**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

మండల కేంద్రమైన పొన్నలూరులో బుధవారం1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వికలాంగుడైన బాబూలాల్ కు రూ 15000 విలువగల ట్రైసైకిల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబూలాల్ మాట్లాడుతూ నాకు సైకిల్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని నా అవసర నిమిత్తం నాకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగు కృష్ణ ప్రసాద్, కాంద్రాతి వెంకటసుబ్బారావు, గొల్లపూడి వెంకట నారాయణ, ఉన్నం నరసింహారావు, షేక్ అబ్దుల్ గఫూర్, నల్లపనేని నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది... న్యాయం నిలిచింది...

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 09**

మూడేళ్ల క్రితం సెప్టెంబర్ 09 న రాజకీయా దురుద్దేశంతో జగన్ రెడ్డి కుట్రపూరితంగా పెట్టించిన తప్పుడు కేసులో అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అర్ధరాత్రి వేళ అరెస్టు చేశారు. 53 రోజులు పాటు జైలులో నిర్బంధించారు. నాటి చీకటి రోజును నిరసిస్తూ.. 'నిజం గెలిచింది' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు కు ప్రజలు సంఘీభావం ప్రకటిస్తున్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు కుసంఘీభావం తెలిపారు. ఐదు దశాబ్దాల నిస్వార్థ రాజకీయ విలువల శిఖరం నారా చంద్రబాబునాయుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆశీస్సులతో కడిగిన ముత్యంలా తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చారని పేర్కొన్నారు. ప్రజా బలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు కు శ్రీరామరక్ష అని వ్యక్తం చేశారు.



# కొమరోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిజం గెలిచింది కార్యక్రమం నిర్వహణ

### 53 కొవ్వొత్తులు వెలిగించి నిజం గెలిచింది అంటూ నినాదాలు చేసిన నేతలు కార్యకర్తలు.





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9.**

నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గత వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులపాటు జైల్లో ఉంచిన సంఘటన కు మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ సంఘటన పట్ల నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కొమరోలు లోని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు 53 కొవ్వొత్తులు వెలిగించి నిజం గెలిచింది అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ముత్తుముల సంజీవరెడ్డి మాట్లాడుతూ, అప్పటి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ కేసు బనాయించి 2024 సంవత్సరం సెప్టెంబర్ 9వ తేదీన నంద్యాలలో అప్పటి వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేశారని, నంద్యాల నుంచి రోడ్డు మార్గంలో చంద్రబాబు నాయుడును అనేక ఇబ్బందులు పెడుతూ విజయవాడ కోర్టుకు తరలించి 53 రోజులపాటు జైలులో ఉంచారని సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆ తరువాత స్కిల్ డెవలప్మెంట్ కేసును విచారించిన న్యాయస్థానం కేసును కొట్టివేసిందని, దీనితో నిజం గెలిచిందని ఆయన పేర్కొన్నారు.నాడు జరిగిన అక్రమ కేసు వలన చంద్రబాబు నాయుడును అక్రమంగా 53 రోజులపాటు జైల్లో ఉంచిన సంఘటన జరిగి నేటికి మూడు సంవత్సరాలు పూర్తి అయిందని ఆయన తెలిపారు. అప్పట్లో జరిగిన సంఘటన నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, ఇచ్చిన పిలుపుమేరకు,మేరకు బుధవారం 53 కొవ్వొత్తులు వెలిగించి వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమ నిర్బంధానికి నిరసన వ్యక్తం చేశామని ఆయన పేర్కొన్నారు. నిజం నిప్పులాంటిదని ఏనాటికైనా నిజం బయటపడుతుందని, నిజం గెలుస్తుందని ఆయన పేర్కొన్నారు ఆ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, వీరం రెడ్డి శంకర్ రెడ్డి, వీరం రెడ్డి శివరామిరెడ్డి, తుమ్మలపెంట వెంకటరమణ, సుబ్బరాయుడు,కొమరోలు మాజీ వార్డ్ మెంబర్ సుభాని, మల్లికార్జున, శ్రీను సుబ్రహ్మణ్యం, రమేష్, కరీముల్లా, ఖాజావలి, అలాం తదితర యువ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత గణపతులనే ప్రతిష్ఠించాలి

### బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి



**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ హిత గణపతి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు, హిందూ బంధువులకు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే వినియోగించి, ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆర్టిఫిషియల్ రంగులు, వివిధ రసాయనాలతో తయారు చేసే విగ్రహాల వల్ల నీరు, నేల, జలచరాలు, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. రసాయనాలు, హానికర పదార్థాల వినియోగం పెరగడం వల్ల భవిష్యత్తులో ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడే ప్రమాదం ఉందని, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు కూడా ఉందని హెచ్చరించారు. భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

# స్మార్ట్ మీటర్ల నిర్వహణపై ఇంజనీర్లకు ప్రత్యేక శిక్షణ

### - వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి
### - విద్యుత్ శాఖ ఎస్ ఈ కె వెంకటేశ్వర్లు





**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ సెప్టెంబర్ 09**

ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ఆదేశాల మేరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ కె. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బుధవారం ఒంగోలులోని విద్యుత్ భవన్ లో స్మార్ట్ మీటర్ల నిర్వహణ, పర్యవేక్షణపై ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇంజినీర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ వినియోగాన్ని ఖచ్చితంగా పర్యవేక్షించడంతో పాటు, విద్యుత్ నష్టాలను తగ్గించడం, వినియోగదారుల విద్యుత్ వినియోగ సమాచారాన్ని సమర్థవంతంగా విశ్లేషించడం, మీటర్ రీడింగ్‌లో పారదర్శకతను పెంపొందించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం సాధ్యమవుతుందని శిక్షణలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పురాతన ఆలయ చోరీ కేసు ఛేదన

### సిఐ వినోద్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర రెడ్డిని అభినందించిన గ్రామస్తులు

**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 9**

మండల కేంద్రం సి ఎస్ పురం లోని ప్రాచీన కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో జూలై 8న చోరీకి గురైన పంచలోహ విగ్రహాల కేసును పోలీసులు ఛేదించి నిందితులను అరెస్టు చేయడంపై గ్రామస్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో కనిగిరి డీఎస్పీ యు. శ్రీధర్ బాబు, పామూరు సిఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసును సవాల్ గా తీసుకుని దర్యాప్తు చేపట్టి చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేయడంపై స్థానికులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సి ఎస్ పురం పోలీస్టేషన్ కు వచ్చిన సిఐ వినోద్ కుమార్, ఎస్సై వెంకటేశ్వరరెడ్డిని స్థానికులు, టిడిపి నాయకులు, దేవస్థాన కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైనదని, ఈ ప్రాంత ప్రజలకు విశేష ఆధ్యాత్మిక విశ్వాసం కలిగిన దేవస్థానమని తెలిపారు. ఆలయంలోని పంచలోహ విగ్రహాలు చోరీకి గురికావడంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, పోలీసులు ప్రత్యేక శ్రద్ధతో దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం అభినందనీయమన్నారు. కేసును ఛేదించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి దేవస్థాన



కమిటీ తరఫున గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, దేవస్థాన కమిటీ చైర్మన్ , మాజీ ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, గ్రామస్తులు మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమ సుందరం, పోకల మాల్యాద్రి, రాయిని వెంకటేశ్వర్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద కళాశాల 83-85-88

### బ్యాచి పూర్వ విద్యార్థుల ఔదార్యం



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 09**

శ్రీ వివేకానంద కళాశాల 83-85-88 బ్యాచి పూర్వ విద్యార్థిని, విద్యార్థులు చేస్తున్న సోషల్ సర్వీస్ భాగంలో ఆకవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు 40 మందికి డ్రైఫ్రూట్స్, పండ్లు పంపిణీ కార్యక్రమము చేశారు అంతరం ప్రాంగణంలో, చెట్లు నాటు కార్యక్రమము డాక్టర్ కరుణ విజయ్ కుమార్ , హెచ్ ఈ ఓ చేతుల మీదుగా కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమమునకు ఎస్సై రిటైర్డ్ , కె పి కాశయ్య , సూర్య సుబ్బరాయుడు, దుర్గా రంగస్వామి రెడ్డి, దుర్గా రాజశేఖర్ రెడ్డి, తిమోతి ప్రసాద్,. కాశయ్య చిలక పోలయ్య, రవి,ఎస్ ఎమ్. స్వరూప్, జనార్ధన్, వేముల ప్రసాదు ప్రసంగి, సింగరి వెంకటేశ్వర్లు ప్రసంగి పాల్గొనడం జరిగినది. జనవరి సంక్రాంతి పండుగ రోజున సందర్భంగా మరెన్నో సేవా కార్యక్రమం నిర్వహించగలమని తెలియజేశారు.

# ఈపంట నమోదుకు ఈనెల 15 ఆఖరి తేదీ

**పీసీపల్లి, పెన్ పవర్ సెప్టెంబర్ 9**

ఈ పంట నమోదుకు ఈనెల 15 ఆఖరి తేదీ అని వ్యవసాయశాఖాధికారి ఎన్ రంగా కృష్ణ తెలిపారు. మండలంలోని చింతగుంపల్లి, లక్ష్మక్కపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ ఎన్ రంగా కృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్ 2026 సీజన్ కు పంట నమోదుకు చివరి తేదీ సెప్టెంబర్ 15 అని, రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు వల్ల కలిగే లాభాలు, ప్రభుత్వ పథకాలకు ఉపయోగాలు గురించి వివరించారు. వివిధ పంటలలో విత్తన శుద్ధి ప్రాముఖ్యతను తెలిపారు. ఈనెల 8న 26.4 మి.మీ వర్షం కురవడంతో రైతులు కంది వేసేందుకు సిద్ధమవుతున్నారని, కంది పంటలో పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, ఆ పంట వల్ల కలిగే లాభాలను వివరించారు. పీఎం కిసాన్ పథకం అందని రైతులు తమ సమస్యలను వెంటనే రైతు సేవా కేంద్రంలో తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి ఎస్.కె




ఆయేషా, గ్రామ వ్యవసాయ సహాయకులు రవీంద్ర పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలు తగ్గించాలి

### ఆర్డీవో కార్యాలయంలో సిపిఐ వినతి

**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9**

నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి కుటుంబాలు అల్లాడుతున్నాయని, వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం ఆర్డీవో కార్యలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిత్యావసర వస్తువులైన చక్కెర, కందిపప్పు, బెల్లం, కొబ్బరి, పామాయిల్, బియ్యం ధరలు తగ్గించాలని, నల్లబజారును అరికట్టాలని, డీజిల్, గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేయాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో డిఏఓ సురేష్ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే నాసరయ్య, షేక్ ఖాసిం, సిపిఐ మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి దుప్పట్ల కాశయ్య, ఆర్టీసీ కేశవ, బిఎస్ఎన్ఎల్ శంకర్, యానాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# నాలుగు నెలల్లోనే రాబడి లోటు ఏకంగా 36,942 కోట్ల

**విజయవాడ, సెప్టెంబర్ 9, పెన్ పవర్:**

కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితి క్లిష్టంగాఉంది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లోనే రాబడి లోటు ఏకంగా 36,942 కోట్లకు చేరుకుంది. ఇది యేడాది మొత్తానికి బడ్జెట్‌లో అంచనా వేసిన 22,003 కోట్ల కంటే ఎక్కువ. అదే సమయంలో ద్రవ్య లోటు 49,134 కోట్లకు చేరింది. ఇది వార్షిక అంచనాలో 64 శాతం. నికర రుణాలు కూడా సరిగ్గా అంతే మొత్తంలో ఉండటం రాష్ట్ర రుణ భారాన్ని స్పష్టం చేస్తోంది.ఈ గణాంకాలను ఆర్థిక వ్యవస్థ కోణంలో చూస్తే రాబడి లోటు 168% పెరగడం అంటే రాష్ట్రానికి వచ్చే రోజూవారీ ఆదాయం కన్నా నిత్యం చేసే ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అర్థం. పన్నులు, పన్నేతర మార్గాల ద్వారా వచ్చే స్వీయ ఆదాయం సరిపోకపోవడంతో ప్రభుత్వ నిర్వహణకే పెద్ద ఎత్తున నిధులు కొరవడుతున్నాయి. ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే, ఆంధ్రప్రదేశ్ అత్యధిక రుణాలు , అత్యధిక రాబడి లోటుతో మొదటి వరుసలో నిలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఇంత క్లిష్టంగా మారడానికి ప్రధాన కారణం జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులు , సంక్షేమ పథకాల ఉచితాల వ్యయం విపరీతంగా పెరిగిపోవడమే. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో సింహభాగం ఈ రోజువారీ నిబద్ధతలకే సరిపోతోంది. మరోవైపు, ఆదాయ మార్గాలను పెంచుకోవడంలోనూ, సంపద సృష్టించే మూలధన వ్యయం సాధించడంలోనూ ఆశించినంత వేగం కనిపించడం లేదు. బడ్జెట్ అంచనాలకు, వాస్తవ రాబడులకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసమే ఈ పరిణామానికి దారితీసింది.ఈ తరహా లోటు నిరంతరం పెరిగిపోతే రాష్ట్ర భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. సంక్షేమ పథకాలు లేదా రోజువారీ నిర్వహణ ఖర్చుల కోసం తెచ్చిన అప్పుల వల్ల మూలధన సృష్టి నిలిచిపోయి అభివృద్ధి కుంటుపడుతుంది. తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే మళ్లీ కొత్త అప్పులు చేయాల్సి రావడం వల్ల రాష్ట్రం రుణ సంక్షోభం దిశగా వెళ్లే ప్రమాదం ఉంది. పైగా, క్రెడిట్ రేటింగ్‌లు తగ్గిపోయి భవిష్యత్తులో కొత్త అప్పులు పుట్టడం కూడా కష్టమవుతుంది. ఈ సంక్షోభం నుండి గట్టెక్కాలంటే ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది. కేవలం అప్పులపై ఆధారపడటం తగ్గించి, కొత్త పరిశ్రమలు, పెట్టుబడుల ద్వారా పన్ను ఆదాయాన్ని పెంచుకునే ప్రణాళికలు రూపకల్పన చేయాలి. ఉత్పాదకేతర ఖర్చులను అదుపు చేస్తూ, సంపదను సృష్టించే మూలధన రంగానికి ప్రాధాన్యం ఇస్తోంది.ఈ ఫలితాలు వచ్చే సరికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

# జనసైనికుల్లో నెలకొన్న నైరాశ్యం

**కాకినాడ, సెప్టెంబర్ 9, పెన్ పవర్:**

జనసేనలో స్తబ్దత నెలకొంది. ఇటు నేతల్లోనూ అటు కార్యకర్తల్లోనూ ఈ నైరాశ్యం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం పెద్దగా లేదు. అక్టోబరు చివరలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ నైరాశ్యం జనసేనను ఎటు వైపు తీసుకెళుతుందన్న చర్చ ఇటు పార్టీలోనూ, అటు కూటమిలోనూ జరుగుతోంది. పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయి కేరళలో ఆయుర్వేద చికిత్స తీసుకు వచ్చిన తర్వాత కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొంటారా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదు. పవన్ ప్రచారానికి రాకుంటే పార్టీ తీవ్రంగా నష్టపోతుందన్న భావన జనసైనికుల్లోనూ, కూటమిలోని మిగిలిన పార్టీల్లోనూ వ్యక్తమవుతుంది. ఈ కారణం వల్లనే జనసైనికుల్లోనూ, నేతల్లోనూ కొంత స్తబ్దత నెలకొందని చెప్పాలి. జనసేన పార్టీలో ఎప్పుడైనా నైరాశ్యం లేదా స్తబ్దత నెలకొన్నప్పుడు, ఆ నైరాశ్యాన్ని పారదోలి పార్టీని ముందుకు నడిపేది ముమ్మాటికీ ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాత్రమే. రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజం. 2019 ఎన్నికల ఓటమి తర్వాత లేదా కూటమి రాజకీయాల నేపథ్యంలో కార్యకర్తలలో అక్కడక్కడా గందరగోళం, నైరాశ్యం ఏర్పడిన ప్రతిసారీ పవన్ కళ్యాణ్ తన స్ఫూర్తిదాయక ప్రసంగాలు, వ్యూహాత్మక నిర్ణయాలతో శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ వస్తున్నారు. పార్టీలో నైరాశ్యాన్ని పారదోలేందుకు, క్యాడర్‌ను ఉత్తేజపరిచేందుకు కేవలం పవన్ కళ్యాణ్ మత్రమే కారణమవుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమన్వయ కమిటీలను నియమించి దిశానిర్దేశం చేయడం ద్వారా



శ్రేణులకు ఆయన భరోసా ఇస్తున్నారు.2024 ఎన్నికల్లో సాధించిన 100% విజయంతో ప్రస్తుతం జనసేన ఏపీ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజా సమస్యలపై స్పందిస్తున్న తీరు కార్యకర్తల్లో గర్వాన్ని, ఉత్సాహాన్ని నింపుతున్నాయి. నాదెండ్ల మనోహర్, నాగబాబు మరియు ఇతర ముఖ్య నేతలు పార్టీ అంతర్గత వ్యవహారాలను చక్కదిద్దుతూ, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ నైరాశ్యానికి తావులేకుండా చూస్తున్నారు. జనసేన బలం వారి అంకితభావం గల జనసైనికులు, వీరమహిళలు. విపక్షాల విమర్శలను తిప్పికొడుతూ సోషల్ మీడియా వేదికగా పార్టీ సిద్ధాంతాలను వారు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. పార్టీ ఎదుగుదల క్రమంలో ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఈ నైరాశ్యాన్ని పారదోలాలంటే స్వయంగా పూనుకోవాలి. అలాగే ఆగస్టు 15వ తేదీ నాటికి నియమిస్తామన్న కమిటీల నియామకాన్ని వెంటనే చేపట్టాలి. నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలన్నఅభిప్రాయం వ్యక్తమవుతుంది.

# సి ఎస్ పురంలో నిజం గెలిచింది కార్యక్రమం

**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 9**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలులో ఉంచిన ఘటనకు మూడేళ్లు పూర్తయి విడుదలైన సందర్భంగా నిజం గెలిచింది స్మాల్ గా కార్యక్రమాన్ని కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 53 కొవ్వొత్తులతో దీపాలు వెలిగించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు మద్దతు తెలిపారు. మండల కేంద్రంలోని సీఎస్పురం టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన పార్టీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో 53 దీపాలు వెలిగించి చంద్రబాబు నాయుడికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి 53 రోజులపాటు జైలులో ఉంచారని, ప్రజాస్వామ్య




విలువలకు విరుద్ధంగా జరిగిన ఈ ఘటనను టీడీపీ శ్రేణులు ఎన్నటికీ మరువబోవన్నారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అండగా నిలిచారని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాలు సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, కోనంగి వెంకట కొండయ్య, బత్తుల వెంకటాద్రి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు గుర్తుగా కొవ్వొత్తుల ప్రదర్శన



**వలేటివారిపాలెం,పెన్ పవర్ సెప్టెంబర్ 9**

మాజీ సీఎం, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని బుధవారం రాత్రి అయ్యవారి పల్లి గ్రామంలో నిర్వహించారు. గత ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైల్లో నిర్బంధించిన చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు చేతిలో కొవ్వొత్తులతో "జై తెలుగుదేశం, జై చంద్రబాబు, సైకో పీడ వదిలింది – నిజం గెలిచింది" అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టే 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి నాంది పలికిందని నేతలు అన్నారు. జగన్ నిరంకుశ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకుపోతోందని తెలిపారు. అమరావతి, పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులను పూర్తి చేసి చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మంచాల మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ మాలకొండ రాయుడు, డీలర్ పాలేట్ రవి, ఆవుల నరేష్, ఉప్పుటూరి మాల్యాద్రి, యల్లంపల్లి భరత్ కుమార్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు దశాబ్దాల రాజకీయ విలువలకు నిలువెత్తు రూపం చంద్రబాబు

### కమతం శ్రీనివాసులు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 09**

రాజకీయ దురుద్దేశంతో నాటి వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసు బనాయించి, చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసి సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా గిద్దలూరు పట్టణంలో తెదేపా శ్రేణులు, కాపు బలిజ నాయకులు నిరసన, సంఘీభావ కార్యక్రమాలు చేపట్టారు. గిద్దలూరు శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ సేవా సంఘం అధ్యక్షుడు కమతం శ్రీనివాసులు ఆధ్వర్యంలో రేడియో బావి సెంటర్లో 53 కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు.– ఈ సందర్భంగా కమతం శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాల నిస్వార్థ రాజకీయ విలువల శిఖరం నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. అప్పట్లో అక్రమంగా అర్ధరాత్రి వేళ అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించినా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది తెలుగు ప్రజల ఆశీస్సులతో ఆయన కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని స్పష్టం చేశారు. ప్రజా బలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబుకు ఎప్పుడూ శ్రీరామరక్ష అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిద్దలూరు కాపు బలిజ సంఘం నాయకులు , తెదేపా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 'నిజం గెలిచింది.. న్యాయం నిలిచింది' అంటూ నినాదాలు చేశారు.

## సొంత ఇల్లు లేని వారికి శుభవార్త

**– ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం కింద పక్కా ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం**

**– కమిషనర్ వెంకట కృష్ణయ్య**

**ఒంగోలు టౌన్, పెన్ పవర్ సెప్టెంబర్ 09**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు పక్కా ఇళ్లను అందించడమే లక్ష్యంగా డిమాండ్ సర్వే చేపట్టినట్లు, అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చని కమిషనర్ వెంకట కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పీఎం ఆవాస్ యోజన 2.0 పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు సర్వే చేపట్టినట్లు తెలిపారు. ఎక్కడా సొంత ఇల్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని, దరఖాస్తుదారులు తమ ఆధార్, కుటుంబ వివరాలు, ఇతర పత్రాలతో స్వర్ణ వార్డ్ సచివాలయంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. తమ డిమాండ్ సర్వే దరఖాస్తులను వార్డు డేటా ప్లానింగ్ అండ్ ఆమెనిటేస్ కార్యదర్శి వద్ద గాని, ఓఎంసీ లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం ద్వారా గానీ అధికారిక వెబ్‌సైట్‌లో స్వయంగా అందించవచ్చని తెలిపారు. ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## హనుమంతరాయుని పల్లెలో షేక్ హసీనా ఆధ్వర్యంలో నిజం గెలిచింది కార్యక్రమం



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

కొమరోలు మండలం హనుమంత రాయిని పల్లె గ్రామంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, గిద్దలూరు నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాలు షేక్ హసీనా ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిజం గెలిచింది కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన షేక్ హసీనా తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు కలిసి 53 కొవ్వొత్తులు వెలిగించి నిజం గెలిచింది అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ కేసును బనాయించి ఆయనను నంద్యాలలో అరెస్టు చేసి 53 రోజులపాటు జైల్లో ఉంచారని. ఆ చీకటి రోజులను నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం సాయంత్రం తమ గ్రామంలో నిజం గెలిచింది కార్యక్రమం నిర్వహించామని ఆమె తెలిపారు. నీతి నిజాయితీ, సుపరిపాలన, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నారా చంద్రబాబునాయుడు ను అక్రమంగా అరెస్టు చేయటం దారుణమని ఆ తరువాత ఆ కేసును విచారించిన న్యాయస్థానం ఆ కేసును కొట్టివేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నిర్దోషిగా ప్రకటించిందని దీనితో నిజం గెలిచిందని ఆమె వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా వైసీపీ పార్టీ ప్రజాసేవకు అంకితమై దురుద్దేశం విధానాలకు స్వస్తి పలికి తాము చేసిన తప్పును గుర్తించి చెంపలు వేసుకుని పశ్చాత్తాపం పడాలని హితువు పలికారు. నిజం నిప్పులాంటిది అని ఏనాటికైనా నిజం గెలుస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కార్యక్రమంలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మౌలాలి తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా అవార్డు అందుకున్న తల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డికి ఆత్మీయ సన్మానం

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటులోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న తల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపికై మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలం తాటిచెర్ల మోటు కాంప్లెక్స్ సమావేశంలో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేసి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. తల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. అంతేగాక గత జూన్ 1వ తేదీ నుంచి కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 గా విధులు నిర్వహిస్తున్నారు. తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు చేస్తున్న కృషిని గుర్తించిన జిల్లా విద్యాశాఖ శ్రీనివాసులు రెడ్డి ని జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపిక చేసింది. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని ఈనెల 5వ తేదీన మార్కాపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు తదితరులు తల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డికి మేమేంటో, ప్రశంసా పత్రాన్ని అందజేస్తూ అభినందించారు. ఆ సందర్భాన్ని



పురస్కరించుకొని తాటిచెర్ల మోటు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తలపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. తనను సన్మానించి అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శ్రీనివాసులు రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అంకితభావం కృషి, నీతి నిజాయితీ, పట్టుదలతో పనిచేసే వారికి సమాజంలో మంచి గుర్తింపు లభించడంతోపాటు అవార్డులు వరిస్తాయని శ్రీనివాసన్ రెడ్డి పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో తాటిచెర్ల మోటు సి ఆర్ పి ఆంజనేయులు, పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హసనాపురంలో బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో నిజం గెలిచింది కార్యక్రమం

**53 కొవ్వొత్తులు విరిగించి నిజం గెలిచింది అంటూ నినాదాలు చేసిన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు**

**నిజం నిప్పులాంటిదని నిజం గెలిచింది అంటూ వ్యాఖ్యానించిన బోనేని**



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

నిజాయితీకి సంకెళ్లు వేసి గత వైసిపి ప్రభుత్వం వైసీసీ పైశాచిక ఆనందం పొందిన రోజుకు మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం సాయంత్రం కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని హసనాపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు 53 కొవొత్తులు వెలిగించి న్యాయం గెలిచింది అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ, నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అప్పటి వైసీపీ ప్రభుత్వం అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ కేసును బనాయించి 2024 సెప్టెంబర్ 9వ తేదీన అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేశారని,ఆ తర్వాత అనేక ఇబ్బందులు పెడుతూ రోడ్డు మార్గాన విజయవాడ కోర్టుకు తరలించి 53 రోజులపాటు జైల్లో ఉంచారని ఆయన తెలిపారు. నిజాయితీకి సంకెళ్లు వేసి అప్పటి వైసిపి ప్రభుత్వం పైశాసికానందం పొంది మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆనాటి అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు తాము నిజం గెలిచింది అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. నిజం నిప్పులాంటిదని, ఏనాటికైనా నిజం గెలుస్తుందని ఆయన తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కేసును విచారించిన న్యాయస్థానం ఆ కేసును కొట్టివేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పునిచ్చిందని, దీనితో న్యాయం గెలిచిందని ఆయన వ్యాఖ్యానించారు. అందువల్లనే అప్పటి వైసిపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడి 2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేసే పార్టీలకు, ప్రభుత్వానికి ప్రజల మద్దతు, ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందని రాష్ట్రాన్ని విధ్వంసం చేసే పార్టీలకు ప్రజలతో తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతారని 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలు నిరూపించాయని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి స్పందన పోయిన భూపాల్ తో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు




**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ కేసులో అరెస్టు చేసి మూడేళ్లు అవుతున్న సందర్భంగా టిడిపి నాయకులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఇందులో భాగంగా మండల టిడిపి నాయకుడు మండవ మురళి మోహన్ మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులతో ఒక ప్రజానాయకుడిని ఇబ్బందులకు గురిచేసినా చివరకు నిజం గెలిచిందని అన్నారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడు 53 రోజుల పాటు జైలులో గడిపిన నిర్బంధ సమయాన్ని గుర్తుచేస్తూ, కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు రమేష్ బాబు, నల్లపనేని రాము, మండవ వెంకటేశ్వర్లు, గంధం నరసయ్య, చుండు రమేష్ బాబు, మాల్యాద్రి, కృష్ణారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిఐ వినోద్ కుమార్




**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 9**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ ను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి, సిబ్బందితో కేసుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని, ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలన్నారు స్థానిక ఎస్సై వెంకటేశ్వరరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## నిజం గెలిచింది తెదేపా కొవ్వొత్తుల ప్రదర్శన

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నాటి చీకటి రోజుకు నిరసనగా బుధవారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో నిజం గెలిచింది పేరుతో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి కొవ్వొత్తులు వెలిగించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com